జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 86 విశాఖపట్నం | శుక్రవారం 11, డిసెంబర్ 2020 | 8 పేజీలు | వెల : 5.00

# 'జగనన్న జీవక్రాంతి' పథకం ప్రారంభం



అమరావతి (ప్రజాపాలన) : వైఎస్సార్ చేయూత, ఆసరా పథకాల్లో అక్క చెల్లెమ్మలకు స్వయం ఉపాధి కల్పించే దిశలో చేపట్టిన మేకలు, గొర్రెల పంపిణీ 'జగనన్న జీవక్రాంతి' పథకాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్యాంప్ కార్యాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా మేలు జాతికి చెందిన 2.49 లక్షల మేకలు, గొర్రెల యూనిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టగా, మొత్తం రూ.1869 కోట్ల వ్యయంతో పథకం అమలు చేస్తున్నారు. కార్యక్రమం ప్రారంభంలో వైఎస్ జగన్‌కు గొంగడి కప్పి, తాటి ఆకులతో రూపొందించిన గొడుగు, మేక పిల్లను లబ్ధిదారులు బహుకరించారు. జగనన్న జీవక్రాంతి పథకం అత్యంత తృప్తి ఇచ్చే పథకాల్లో ఇది ఒకటి. వ్యవసాయంతో పాటు, మేకలు, పశువులు, కోళ్లు, చేపల సాగు వంటివి చేపడితే రైతుల కుటుంబాలకు ఎంతో అండగా ఉంటుంది. కరవు, కాటకాలు వచ్చినా అవి ఆదుకుంటాయి. రైతన్నలకు, అక్క చెల్లెమ్మలకు అదనంగా ఆదాయం కల్పించే వనరులు అవి. గత ప్రభుత్వాలు ఏనాడూ వ్యవసాయ అనుబంధ రంగాలను బాగు చేయాలని భావించలేదు. చిత్తశుద్ధితో పథకాలు చేపడితే ఎలా ఉంటాయన్న దానికి ఉదాహరణ. అమూల్‌తో ఒప్పందం తర్వాత 4.69 లక్షల యూనిట్ల ఆవులు, గేదెల పంపిణీ, అంటే ఒక ఆవు దూడ లేదా కడుపుతో ఉన్న గేదె పంపిణీ. ఇవాళ 2.49 లక్షల యూనిట్ల మేకలు, గొర్రెలు పంపిణీకి ఇవాళ శ్రీకారం. ఒక్కో యూనిట్‌లో 15 మేకలు లేదా గొర్రెలు. వాటిలో 14 ఆడవి కాగా, ఒకటి మగది (మేకపోతు లేదా పొట్టేలు). గ్రామీణ ప్రాంతాల్లో చేయూత, ఆసరా కింద ఊరికే సహాయం చేయడం కాకుండా, ఆ డబ్బులతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అక్క చెల్లెమ్మలు వ్యాపారం చేసుకునేలా ప్రయత్నం. దాని వల్ల అదే గ్రామంలో వారికి ఉపాధి కల్పించడంతో పాటు, ఆదాయ వనరు ఏర్పర్చినట్లు అవుతుంది. దాని వల్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అక్క చెల్లెమ్మల జీవితాలు మారుతాయి. చేయూత పథకంలో ఏటా రూ.18,750 చొప్పున 4 ఏళ్లలో మొత్తం రూ.75 వేలు ఇవ్వడంతో పాటు, వారిని చేయి పట్టుకుని నడిపిస్తే బాగుంటుందని, ఒక తమ్ముడిగా, అన్నగా, ఒక కుటుంబ సభ్యుడిగా ఈ అడుగులు ముందుకు పడుతున్నాయి. ఇవాళ 2.49 లక్షల యూనిట్లను దాదాపు రూ.1869 కోట్ల వ్యయంతో పథకం. 4.69 యూనిట్లు ఆవులు, గేదెల పంపిణీకి రూ.3500 కోట్లకు పైగా వ్యయం. రెండూ కలిపి దాదాపు రూ.5500 కోట్ల వ్యయంతో అక్క చెల్లెమ్మల జీవితాలు మార్చే ప్రయత్నం. 2,11,780 ఆవుల యూనిట్లు, 2,57,211 గేదెల యూనిట్ల పంపిణీని వారం క్రితం ప్రారంభించాం. పథకం ప్రారంభం రోజున 7 వేల యూనిట్లు పంపిణీ చేశాం. వచ్చే ఫిబ్రవరి నాటికి లక్ష యూనిట్లు, ఆ తర్వాత ఆగస్టు నుంచి మళ్లీ ఫిబ్రవరీ (2022) వరకు 3.69 లక్షల యూనిట్లు పంపిణీ చేయడం జరుగుతుంది. ఆ విధంగా దాదాపు 4.69 లక్షల యూనిట్ల ఆవులు, గేదెలు పంపిణీ జరుగుతుంది. గొర్రెల యూనిట్లు 1,51,671 ఇంకా 97,480 మేకల యూనిట్లు పంపిణీకి షెడ్యూల్ ఇచ్చాం. 5 నుంచి 6 నెలల వయసున్న 14 మేక పిల్లలు, ఒక పొట్టేలు లేదా మేకపోతు ఇస్తాం. తొలి దశలో వచ్చే మార్చి చివరి నాటికి 20 వేల యూనిట్లు పంపిణీ. రెండో విడతలో ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు 1.30 లక్షల యూనిట్లు. మూడో సెప్టెంబరు నుంచి డిసెంబరు వరకు 99 వేల యూనిట్లు పంపిణీ. ఆ విధంగా దాదాపు 40 లక్షల మేకలు, గొర్రెలు. ఎక్కడెక్కడి నుంచో సేకరించాల్సి వస్తోంది. రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అక్క చెల్లెమ్మల జీవితాలలో వెలుగులు తీసుకు వచ్చేందుకు ఏడాదిన్నరగా ఎన్నో పథకాలు అమలు చేశామంటూ వాటి ప్రస్తావన. ఇంకా నామినేటెడ్ పదవులు, నామినేషన్ విధానంలో ఇచ్చే పనుల్లో 50 శాతం అక్క చెల్లెమ్మలకు ఇస్తూ చట్టం చేశాం. మరోవైపు దాదాపు 31 లక్షల ఇళ్ల స్థలాల పట్టాలు కూడా అక్క చెల్లెమ్మల పేరుతోనే రిజిస్ట్రేషన్ చేసి ఇస్తున్నాం. ఈ ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వం. అక్క చెల్లెమ్మలకు తోడుగా నిలబడే ప్రభుత్వం. ఇవన్నీ కూడా గతంలో చేయూత డబ్బు ఇచ్చి, ఆ సొమ్ముతో అక్క చెల్లెమ్మలకు జీవనోపాధి కల్పించే చర్యలు తీసుకున్నాం. వారికి జీవనోపాధి కోసం ఐటీసీ, అమూల్, రిలయెన్స్, పీ అండ్ జీ, హెచ్‌ఎల్‌ఎల్, అల్లానా వంటి సంస్థలతో ఒప్పందం. ఆయా సంస్థల సహకారంతో అక్క చెల్లెమ్మలకు వ్యాపారంలో తోడ్పాటు. వ్యాపారంలో అక్క చెల్లెమ్మలకు తప్పనిసరిగా లాభాలు వచ్చేలా ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. అయితే అక్కచెల్లెమ్మలలో ఎవరైతే మేకలు, గొర్రెలు కావాలనుకున్నారో వారికి ఇవాళ ఇస్తున్నాం. వారు స్థానిక జాతుల్లో నచ్చిన వాటిని కొనుగోలు చేసుకునే అవకాశం. వారికి సరైన ధరకు మేకలు, గొర్రెలు వచ్చేలా, అన్నీ సవ్యంగా జరగడం కోసం ప్రత్యేకంగా ఒక కమిటీ కూడా ఏర్పాటు. ఇద్దరు పశు వైద్యులు, సెర్ప్ అధికారులు, బ్యాంక్ అధికారులతో కమిటీ ఏర్పాటు. అవి లబ్ధిదారుడికి అడుగడుగునా తోడుగా నిలుస్తాయి. వారి ధృవీకరణ తర్వాతే వాటి కొనుగోలు. ఆ విధంగా అక్క చెల్లెమ్మలకు అన్ని రకాలుగా సహాయ, సహకారాలు అందిస్తూ చేయి పట్టుకుని నడిపిస్తారు. దీని వల్ల అక్క చెల్లెమ్మలకు మంచి జరుగుతుంది. గ్రామాలలో ఆర్బీకేలు రైతులకు వ్యవసాయ పరంగానే కాకుండా, వారికి పశువుల పోషణలో కూడా పూర్తిగా తోడ్పడతాయి. రైతులు, అక్క చెల్లెమ్మలను ఆర్బీకేలు చేయి పట్టుకుని నడిపిస్తాయి. పశువుల మంచి చెడులు చూసే వ్యవస్థ కూడా ఆర్బీకేలలో ఏర్పాటు. నత్తల నివారణ, వ్యాధి నిరోధక టీకాలు, బాహ్య పరాన్న జీవుల నిర్మూలన, పశు ఆరోగ్య సంరక్షణ కార్డుల జారీ వంటివి ఆర్బీకేల పరిధిలో ఇంకా సమతుల్యమైన దాణా సరఫరా. వైయస్సార్ సన్నజీవుల నష్ట పరిహారం పథకం (ఇన్సూరెన్సు). దీన్ని కూడా ఆర్బీకేల పరిధిలోకి తీసుకువస్తున్నాం. టీకాలు వేయడం, వెటర్నరీ సర్వీసులు కూడా ఆర్బీకేల పరిధిలోకి తెస్తాం. రైతుల మాదిరిగా పశువులకు కూడా పశు కిసాన్ క్రెడిట్ కార్డులు జారీ. ఆవులు, గేదెలు కొన్న వారితో పాటు, మేకలు, గొర్రెలు కొన్నవారికి కూడా ఉపయోగం. ఇంకా ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకల ఆధునిక పోషణ, యాజమాన్య పద్ధతులపై శిక్షణ. కర్నూలు జిల్లా డోన్, అనంతపురం జిల్లా పెనుగొండలో గొర్రెల పెంపకం శిక్షణా కేంద్రాలకు అనుమతి, త్వరలోనే ఏర్పాటు. వాటిలో శిక్షణ ఇచ్చి, సర్టిఫికెట్లు కూడా జారీ చేస్తాం. మాంసం కొనడానికి అల్లానా గ్రూప్ ఉంది. ఆ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. అయితే అంత కంటే ఎక్కువ ధర వస్తే అక్కచెల్లెమ్మలు నేరుగా అమ్ముకోవచ్చు. అల్లానాకే అమ్మాలని లేదు. అల్లానా గ్రూప్ తూర్పు గోదావరి, కర్నూలు జిల్లాలలో మీట్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు చేస్తోంది. వ్యవసాయం, పాడి పశువుల రంగంలో ఉన్న రైతులు, అక్క చెల్లెమ్మలకు ప్రభుత్వం ఎంతో అండగా ఉంటుంది. రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుంది. ఇల్లాలు బాగుంటే ఇల్లు బాగుంటుంది. అక్క చెల్లెమ్మలు బాగుంటే, రాష్ట్రం బాగుంటుందని, వారి ముఖాల్లో అహర్నిశలు సంతోషం ఉండేందుకు మన ప్రభుత్వం కృషి చేస్తుంది. 'ఆ అక్క చెల్లెమ్మలకు అన్నగా, తమ్ముడిగా అండగా ఉంటానని మరోసారి భరోసా ఇస్తూ, మీరు చేపట్టబోయే ఈ వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా విలసిల్లాలని, మీకు ఇంకా మంచి జరగాలని, మీకు ఇంకా మేలు చేసే అవకాశం దేవుడు కల్పించాలని మనసారా కోరుకుంటున్నాను'. అంటూ జగన్ ప్రసంగం ముగించారు.

### మరింత తోడుగా నిలుస్తాం :

రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాల్లో మరింత తోడుగా నిలుస్తామని ఆ తర్వాత వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడిన అల్లానా గ్రూప్ ఛైర్మన్ ఇర్ఫాన్ వెల్లడించారు. రాష్ట్రంలో మీట్ ప్రాససింగ్ యూనిట్లతో పాటు, మ్యాంగో ప్రాససింగ్ యూనిట్ కూడా ఏర్పాటుకు ఇదే సరైన సమయమని ఇర్ఫాన్ పేర్కొనగా.. జగన్ స్వాగతించారు. మరోవైపు బ్రిటన్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా వంటి దేశాలలో మేకలు, గొర్రెలలో మంచి బ్రీడ్ ఉందని, వాటిని ఇక్కడికి కూడా తీసుకువస్తే, రైతులు, అక్క చెల్లెమ్మలకు ఎంతో మేలు జరుగుతుందని, అందుకు తాము సహకరిస్తామని అల్లానా గ్రూప్ ఛైర్మన్ తెలిపారు. దీనిపైనా సానుకూలంగా స్పందించిన వైఎస్ జగన్, ఆ దిశలో చురుకుగా పరిశీలించాలని పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం, రెవెన్యూ మంత్రి ధర్మాన కృష్ణదాస్, మంత్రులు బొత్స సత్యనారాయణ, బాలినేని శ్రీనివాసరెడ్డి, కురసాల కన్నబాబు, డాక్టర్ సీదిరి అప్పలరాజు, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, ఏపీ అగ్రి మిషన్ వైస్ ఛైర్మన్ ఎంవియస్ నాగిరెడ్డి, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్యతో పాటు, వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరు కాగా, జిల్లాల నుంచి అధికారులు, పథకం లబ్ధిదారులు వీడియో కాన్ఫరెన్సు ద్వారా పాల్గొన్నారు.



## శ్రీ దత్త బ్రెయిన్ అండ్ న్యూరో సెంటర్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి









నరసరావుపేట.ప్రజాపాలన : స్థానిక ప్రకాష్ నగర్ లోని శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , గురువారం బ్రెయిన్, న్యూరో అండ్ కిడ్నీ కేర్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కపిలవాయి విజయ్ కుమార్, శ్రీ దత్త హాస్పిటల్ ఎండి డాక్టర్ గార్లపాటి కృష్ణ కాంత్, డాక్టర్ గార్లపాటి జ్ఞానేశ్వరి, మెదడు నరముల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్లు ఎం బి నవీన్ కుమార్, ఊపిరితిత్తుల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ పి మహేశ్వరరావు, కిడ్నీ మూత్ర సమస్య శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ అన్నా మణికంఠ సురేష్, కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ బి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# నీటి కాలుష్య నివారణకు ప్రభుత్వాలు నడుం కట్టాలి

- పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు,తెలుగు భాషోద్యమ సమాఖ్య అధ్యక్షులు, మేధావుల ఫోరం సభ్యులు జంపాల గంగాధరరావు
- ఏలూరు సంఘటన చూసైనా, ఏమరుపాటు వీడండి
- పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో వాటర్ ప్లాంట్లను చెక్ చేయాల్సిందే
- మరింత ప్రమాదం కాకముందే మేల్కొనాలి ప్రభుత్వ బాధ్యత ప్రజా సంక్షేమమే
- నీటి కాలుష్య నివారణకు చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాల్సిందే
- వృద్ధులు, మహిళలు, చిన్నారులకు పొంచి ఉన్న ప్రమాదం
- ఆక్వా పరిశ్రమల వల్ల నీరు కలుషితం అయ్యే ప్రమాదం ఎక్కువ



చీరాల(ఒంగోలు) : నీటి కాలుష్య నివారణకు ప్రభుత్వాలు నడుం కట్టాలని, ఏలూరు సంఘటన చూసైనా, ఏమరుపాటు వీడండి, పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో వాటర్ ప్లాంట్లను చెక్ చేయాల్సిందేనని, పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు, తెలుగు భాషోద్యమ సమాఖ్య అధ్యక్షులు, ఆంధ్ర మేధావుల ఫోరం సభ్యులు, జంపాల.గంగాధరరావు కోరారు.ఆక్వా పరిశ్రమల వల్ల నీరు కలుషితం అవుతుందని పరిశోధకులు ఎప్పుడో చెప్పారు, కానీ అధికారులు సరైన రీతిలో స్పందించిన దాఖలాలు లేవు. ఏలూరులో జరిగిన సంఘటన చూసి అయినా అధికారుల మేలుకొని, నీరు కలుషితం అయ్యే ప్రాంతాలను గుర్తించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలి లేనిపక్షంలో, వృద్ధులు,బాలింతలు, మహిళలు, చిన్నారుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది. కొంతమంది వ్యాపారపరంగా వాటర్ ప్లాంట్ పెడుతున్నారు. నీటి కాలుష్య నివారణకు ప్రభుత్వాలు నడుం కట్టాలి, ఎందుకంటే ప్రజా సంక్షేమమే ప్రభుత్వ బాధ్యత, ఇప్పటికీ ఏలూరులో జరిగిన సంఘటనతోనైనా, ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉంది, ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా, రాష్ట్రంలోని అన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నీటి సరఫరా వాటర్ ప్లాంట్లను, కాలువలు, నదులు, చెరువులను చెక్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. లేకపోతే భవిష్యత్తులో అన్ని ఊర్లు, ఏలూరులోలా మారే పరిస్థితి ప్రమాదం పొంచి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విషయ పరిజ్ఞానంలేక, అవగాహన లోపంతో, వ్యర్థాలు ఉన్నాయో లేదో తెలుసుకోకుండానే కాలువలు, నదులు, చెరువులలోని నీటినే తాగుతున్నారు విషయాన్ని ప్రభుత్వం గమనించాల్సిందిగా ఆయన కోరారు. ఆక్వా తదితర పరిశ్రమల నుండి వచ్చే వ్యర్థ పదార్థాలను, కాలువలు నదులలోనే వదిలివేస్తున్నా, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికే పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఇంజనీర్లు, పబ్లిక్ హెల్త్ ప్రొఫెసర్లు సైతం, ఆక్వా పరిశ్రమల వల్ల నీరు కలుషితం అయ్యే ప్రమాదం ఎక్కువగా ఉందని, భూగర్భ జలాలు సైతం వీటివల్ల కలుషితమైపోయాయి. లేడ్, నికేల్, ఆర్గాన్, ఫ్లోరిన్ వంట ప్రమాదకరమైనవి, భూగర్భ జలాలలో చేరి నీటిని కలుషితం చేసే ప్రమాదం పొంచి ఉంది. కావున ప్రభుత్వం మేల్కొని వాటర్ ప్లాంట్లను తనిఖీ చేయడంతోపాటు, మంచినీటి సరఫరా జరిగే అన్ని ప్రాంతాల లోనూ, కాలువలు, నదులు, చెరువులు వంటి వాటి ప్రాంతాలలో, ఇతర పరిశ్రమల నుండి వచ్చే వ్యర్థాలు రాకుండా, అందులో కలవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత, ఎంతైనా ఉందని ఆయన అన్నారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ నీరు త్రాగటానికి ఉపయోగపడేవేనా!



జగ్గయ్యపేట (ప్రజాపాలన) : జగ్గయ్యపేట పట్టణంలో ఫ్లోరిడ్ వాటర్ అవటంతో జగ్గయ్యపేట పట్టణ మున్సిపాలిటీ ఫ్లోరిడ్ వాటర్ కాకుండా స్వచ్ఛమైన డ్రింకింగ్ వాటర్‌ను క్లోరినేషన్ చేసి కుళ్ళాయిల ద్వారా అందిస్తుంది.నీరు ఫ్లోరిడ్ ఉందన్న భయంతో ప్రజలు మినరల్ వాటర్ వైపు మక్కువ చూపుతున్నారు.ఇదే ఆసరా చేసుకొని జగ్గయ్యపేట పట్టణంలో ఎటువంటి ఐయస్ఐ స్టాండ్‌లు తగ్గటుగా లేకుండా మినరల్ ప్లాంట్ లను యద్దేచ్ఛగా ఏర్పాటు చేస్తూ మంచినీరు కొంతమంది అధికారులతో కుమ్మక్కై అమ్ముకుంటున్నారని ప్రజల నుండి మున్సిపల్ అధికారుల తీరుపట్ల విమర్శిస్తున్నారు. పట్టణంలో సుమారు మీటర్ ల పరిధిలో ఇంటి పరిసర ప్రాంతాలలోనే వాటర్ ప్లాంట్లున్నాయని,ఇంటిలో వాడే డ్రైనేజి వాటర్ మరియు అడుగుల దూరంలోనే ఉన్న సెప్టిక్ ట్యాంకులుండగా మినరల్ వాటర్ పేరుతో 150 అడుగుల నుండి 300 అడుగుల వరకు బోర్ బావిలను ఏర్పాటు చేసి కొంతమంది మినరల్ ప్లాంట్ నిర్వాహకులు నీరును స్టోర్ చేసి వాటిలో కెమికల్ వేసి మినరల్ వాటర్ పేరుతో ప్రజలకు డబ్బులు తీసుకొని అంటగటడం జరుగుతుంది.అపరిశుభ్రత వాటర్ ని,బాటిల్స్ లను ఇండ్లకు వెళ్ళి ఇవ్వడం జరుగుతుంది .దీనితో పేటలో ఎక్కువ మంది మెకాళ్ళ నొప్పులు,నరాల బలహీనతలు తలుతుతున్నాయని ప్రజలు భావిస్తున్నారు.గతంలో స్వచ్ఛంధంగా మినరల్ వాటర్ ప్లాంట్ ను నిర్వహించిన మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటూరి చిన్న య్నెక్క మినరల్ వాటర్ ప్లాంట్ ను అధికారులు సీజ్ చేయటం జరిగిందన విషయాలు గుర్తు చేసుకోవచ్చు.ఇప్పటికే మినరల్ వాటర్ నిర్వాహకులు అమ్ముతున్న వాటర్ పై ప్రజలు,పత్రికల నుండి పలు అనుమానాలు వ్యక్తం అవుతుండగా ప్రస్తుత మున్సిపల్ కమీషనర్ సుభాష్ చంద్రబోస్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులపై ప్రభుత్వ అనుమతుల పై ఆయా ప్లాంట్ నిర్వాహకులకు నోటీసులు అందించటం జరిగింది.కాని నేటికి నోటీసులు ఇచ్చిన మున్సిపల్ అధికారులు మినరల్ వాటర్ పై కన్ను కూడా వేయకపోవడం పట్ల అధికారుల తీరు పట్ల ప్రజల నుండి పలు అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.ఇప్పటికే నీరు కలుషితమై ఏలూరులో ప్రజలు అనారోగ్యాలకు గురై,ప్రాణాపాయ స్థితి సంఘటనలు మరవక ముందే జగ్గయ్యపేట మినరల్ ప్లాంట్ ల నీరు క్వాలిటీ పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఇప్పటికైన మున్సిపల్ అధికారులు తీరు మార్చుకొని ఐయస్ఐ మినరల్ వాటర్ ప్లాంట్ ద్వారా,ప్రభుత్వ అనుమతులతో లైసెన్స్ కలిగిన మినరల్ వాటర్‌ల నుండే ప్రజలకు త్రాగునీరు అందించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.లేని పక్షంలో మున్సిపల్ శాఖామత్యులైన బొత్సా సత్యనారాయణ దృష్టికి మున్సిపల్ అధికారుల తీరుపట్ల పలువురు మేదావులు ఫిర్యాదు చేయటానికి రంగం సిద్ధం చేసుకుంటున్నట్లుగా సమాచారం తెలుస్తుంది.వెంటనే మినరల్ వాటర్ ఐయస్ఐ నిబంధనలు పాటించని మినరల్ వాటర్ ప్లాంట్ల పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కనక నాగవరపమ్మ వారి దర్శనం చేసుకున్న అధికారులు



వేటపాలెం(ఒంగోలు) : వేటపాలెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి నేతాజీ, వేటపాలెం యం.ఆర్.వో. లింగమహేశ్వరరావు మండల సర్వేయర్. శ్రీనివాసరావు, రామన్నపేట పంచాయతీ ఈవో.ప్రసాద్, మాజీ ఎంపీపీ బండ్ల తిరుమలదేవి, డ్రైనేజీ డి.ఈ సుబ్బారావు, కార్తీక మాసం సందర్భంగా, వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ, రావూరు పేట శివారులో వేంచేసియున్న, శ్రీ కనక నాగవరపమ్మవారి దర్శనం చేసుకున్నారు. కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఏ.బానుమూర్తి, డైరెక్టర్స్ సాంబిరెడ్డి, బండ్ల బాబు, ఎండోమెంట్ ఈవో.శివనాగదాసు, తిమ్మసముద్రం దేవస్థానం ఈవో. శ్రీనివాసరావు మొదలగు వారు పాల్గొన్నారు.

## హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మొండితోక



వీరులపాడు 10డిసెంబర్ ప్రజాపాలన : వీరులపాడు మండలంలోని దొడ్డదేవరపాడు గ్రామంలో నూత నం గా నిర్మించనున్న హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే డా. మొండితోక.జగన్ మోహన్ రావు శంకు స్థాపన చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడంతో పాటు ,ప్ర జారోగ్యం విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పె ట్టిందని ,అందులో భాగంగానే ప్రతి గ్రామంలో హెల్త్ సెంటర్లు ,ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణాలకు ముఖ్య మంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు.గ్రామాల్లో హెల్త్ సెంటర్ ల నిర్మాణల ద్వారా పేద, బడుగు బలహీన వర్గాల ప్ర జలకు ప్రభుత్వ ప్రాథమిక వైద్యం అందుబాటులో ఉం టుందని ,దీని ద్వారా ప్రజలకు మరింత మేలు కలుగు తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధికా రులు ,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

## నేరస్తులకు భయం లేకుండా పోయింది: సుచరిత

విజయవాడ (ప్రజాపాలన) : నగరంలోని నేషనల్ హ్యూమన్ రైట్స్ డే కార్యక్రమంలో హోంమంత్రి సుచరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. నిర్భయ లాంటి చట్టాలున్నా నేరస్తులకు భయం లేకుండా పోయిందన్నారు. దిశ చట్టం ప్రకారం 21 రోజుల్లో శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి జిల్లాకు ప్రత్యేక న్యాయస్థానాలను ఏర్పాటు చేయనున్నట్లు హోంమంత్రి తెలిపారు.

## ఏపీపీఎస్సీ ఉద్యోగాల క్యాలెండర్ ఏమైంది? : పవన్

అమరావతి (ప్రజాపాలన) : ఏపీపీఎస్సీ ఉద్యోగాల క్యాలెండర్ ఏమైందని ప్రభుత్వాన్ని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. గ్రూప్-1 నోటిఫికేషన్ ఇచ్చి రెండేళ్లయిందని.. ప్రిలిమ్స్‌లో 51 తప్పులు వచ్చాయని అభ్యర్థులు కోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని వ్యాఖ్యానించారు. నిరుద్యోగుల అభ్యంతరాలను ఏపీపీఎస్సీ పరిగణనలోకి తీసుకోకపోవడం

## కనకనాగవరపమ్మ దేవస్థానంలో భోజనశాల ప్రారంభోత్సవం



వేటపాలెం(ఒంగోలు) : వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ, రావూరు పేట శివారులో వేంచేసియున్న శ్రీ కనక నాగవరపు అమ్మ దేవస్థానం వద్ద, సంతరావూరు గ్రామస్తులు సామినేని శంకరావు జ్ఞాపకార్థం ఆంజనేయులు, సుమారు పది లక్షల రూపాయలతో నిర్మించిన భోజనశాల ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ అచ్చంశెట్టి భానుమూర్తి, ధర్మకర్తలు



సాంబిరెడ్డి, బండ్ల బాబు, లక్ష్మీ పార్వతి, దుర్గ, వెంకటమ్మ, చెంచమ్మ, కనకనాగవరపమ్మ దేవస్థాన మేనేజర్ శివనాగదాసు, రిటైర్డ్ విశ్రాంత ఉద్యోగులు సత్యనారాయణ, నాగేశ్వర్‌రెడ్డి మరియు భక్తులు పాల్గొన్నారు. అదే విధముగా కార్తీక అమావాస్య సందర్భంగా, అన్ని ప్రాంతముల నుండి వచ్చు భక్తులకు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా, కరోనా పద్ధతులు పాటిస్తూ, కార్యక్రమము జరుగునని ట్రస్ట్ బోర్డు చైర్మన్ భాను తెలియజేశారు.

## తోట త్రిమూర్తులుతో ఆమంచి భేటీ



చీరాల(ఒంగోలు) : చీరాల మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ ఆమంచి కృష్ణమోహన్, తమ క్రిస్టల్ సీ ఫుడ్స్ లో ఉద్యోగం చేసే, రాము వివాహమహోత్సవము, తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలో జరగ్గా అందులో పాల్గొన్నారు. అనంతరము మాజీ శాసనసభ్యులు, మండపేట వైసిపి ఇన్చార్జ్ తోట త్రిమూర్తులుతో సమావేశమయ్యారు. రాష్ట్ర రాజకీయాల గురించి వారు ముచ్చటించుకున్నారు. ఆమంచితో పాటు సయ్యద్ వసీమ్, క్రిస్టల్ ఫ్యాక్టరీలో పనిచేసే సిబ్బంది కూడా హాజరయ్యారు.

## మెగా రక్తదానం శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



చల్లపల్లి (ప్రజాపాలన) : ఆపదలో ఉన్న వారి ప్రాణాలను నిలిపేది రక్తం మాత్రమేననీ రక్తదానంపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పేర్కొన్నారు.హ్యూమన్ రైట్స్ మిషన్ ఆధ్వర్యంలో



అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా చల్లపల్లి లోని సీయోను వృద్ధాశ్రమంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదానంపై ప్రజల్లో అపోహలు ఉన్నాయనీ కొత్తగా ఇచ్చేవారు తక్కువ గా ఉంటున్నారని చెప్పారు.ప్రజల్లో అవగాహన తీసుకురావాలనీ యువత ఎక్కువగా ఉన్నచోట శిబిరాలు జరగాలని తెలిపారు.రక్తదానం చేస్తున్న వారిని పలకరించి వారిని అభినందించారు. హ్యూమన్ రైట్స్ మిషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ నిర్వాహకులను అభినందించారు.మొత్తం 40 మందికి పైగా రక్తదానం చేశారు.హెచ్ఆర్ఎం జిల్లా కోశాధికారి బెల్లంకొండ వెంకటేశ్వరరావు, అధ్యక్షతన జరిగిన సభలో హెచ్ఆర్ఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అడపా సాయిబాబు,జిల్లా అధ్యక్షులు దేవరపల్లి బాబూరావు,ప్రధాన కార్యదర్శి బీడీఆర్.ప్రసాద్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కోయ సుధ,పట్టాభి బ్లడ్ బ్యాంక్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ మహమ్మద్ సిలార్,డాక్టర్ శివప్రసాద్,విశ్రాంత రెవెన్యూ అధికారి ఎం. వి.కృష్ణారావు,వైసీపీ నాయకులు మోపిదేవి ద్వారకానాథ్,ఆశ్రమ నిర్వాహకులు శీలం భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్ సామినేని



జగ్గయ్యపేట (ప్రజాపాలన) : కృష్ణానది జలాలతో జగ్గయ్యపేట పట్టణానికి మంచినీటి సరఫరా అభివృద్ధి పథకం ప్రారంభోత్సవానికి ఈ నెల 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ పురపాలక పరపాలన మరియు పట్టణాభివృద్ధి,పట్టణ గృహాలు శాఖామాత్యులు బొత్స సత్యనారాయణ గారి పర్యటన నేపథ్యంలో జగ్గయ్యపేట పట్టణ సమీపంలోని పద్మావతి నగర్ లో గల జగ్గయ్యపేట పురపాలక సంఘ హెడ్ వాటర్ వర్క్స్,జగ్గయ్యపేట పట్టణంలోని నెహ్రూ సెంటర్ లోని సభ స్థలాన్ని గురువారం రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను పరిశీలించారు.

## సెల పాడు గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



చేబ్రోలు ప్రజా పాలన : మండల పరిధిలోని సెల పాడు గ్రామంలో ద్రాక్షావల్లి ప్రార్ధన మందిరము నందు ఫాస్టర్ వీసం. మోషే ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఫాస్టర్ మోసే మాట్లాడుతూ ఏసు క్రీస్తు పుట్టుక గురించి ఆయన చేసిన త్యాగాల గురించి మంచి వర్తమానం సంగతులకు అందించి, కేక్ కట్ చేసి, ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం 500 మందికి ప్రేమ విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాస్టర్లు, సంఘ పెద్దలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా వైసీపీ నాయకుడు జానీ బాష జన్మదిన వేడుకలు



పొన్నూరు ప్రజాపాలన : వైసీపీ నాయకుడు షేక్.జానీ బాష జన్మదిన వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా జరిగాయి. స్థానిక ఐలాండ్ సెంటర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నాజ్ యూత్ వారు ఏర్పాటు చేసిన భారీ బర్త్ డే కేకు ను జానీ బాష కట్ చేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ జరిగింది.యువత పాల్గొని టపాసులు పేల్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నాజర్, అంకినీడు చౌదరి, కోట శ్రీనివాసరావు ,బర్కత్ సల్మాని ,కాలేష ,జాఫర్ ,సుబాని ,పోలిశెట్టి శ్రీనివాసరావు ,ఖాదర్, దేవరకొండ కోటేశ్వరరావు, అభిమానులు, కార్యకర్తలు, మిత్రులు పాల్గొన్నారు.

## ప్రాంగణ నియామకాల్లో విజ్ఞాన్ విద్యార్థుల ప్రతిభ

### రూ.3.5లక్షల వార్షిక ఆదాయంతో ఉద్యోగాలు



గుంటూరు, ప్రజా పాలన : ప్రముఖ పారిశ్రామిక కంపెనీల్లో తమ విద్యార్థులు అత్యంత ప్రతిభతో ఉద్యోగాలు సాధించారని విజ్ఞాన్ నిరులా మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పాతూరి రాధిక తెలిపారు. గత కొద్ది రోజులుగా వివిధ సంస్థలు నిర్వహిస్తున్న ప్రాంగణ నియామకాల్లో 25మంది విద్యార్థులు కొలువులు సాధించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా.. విద్యార్థులకు గురువారం పలకలూరు రోడ్డులోని విజ్ఞాన్ నిరులాలో.. అభినందన సభ నిర్వహించారు. ప్రిన్సిపాల్ రాధికా మాట్లాడుతూ..టీసిఎస్ సంస్థకు 6గురు విద్యార్థులు రూ. 3. 3లక్షల వార్షిక వేతనాలతో ఇన్ఫోసిస్ కంపెనీకి 19మంది విద్యార్థులు రూ. 3. 6లక్షల వేతనాలతో ఎంపికయ్యారు అని వెల్లడించారు. ఉద్యోగాలు సాధించిన వారు..సిఎస్ఇ, ఈసీఈ, ఐటీ విభాగపు విద్యార్థినులు కాగా వారందరికీ అయా విభాగాధిపతులు సుజాత, సంధ్యా, లక్ష్మణ్ ప్రత్యేక అభినందనలు తెలిపారని.. నిరుల ప్లేస్మెంట్ సెల్ ఇంఛార్జి నరేష్ వెల్లడించారు. విద్యార్థులకు.. విజ్ఞాన్ సంస్థల చైర్మన్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, సిబ్బంది అభినందించారు.

## బుచ్చిపాపన్న పాలెం గ్రామంలో 60.3 లక్షల రూపాయల విలువతో

# వైయస్సార్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రం, 3 అంగన్వాడీ కేంద్రాలకు శంఖుస్థాపన

### శంకుస్థాపన చేసిన నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



రొంపిచర్ల. ప్రజాపాలన : నరసరావుపేట నియోజకవర్గం, రొంపిచెర్ల మండలం బుచ్చిపాపన్న పాలెం గ్రామం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని విద్య ,వైద్యానికి పెద్దపీట వేసి ఒక రాష్ట్ర అభివృద్ధికి సూచికలైన ఈ రెంటినీ అభివృద్ధి పథంలో నడిపిస్తే రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తుందనే సదుద్దేశంతో 21.8 లక్షలతో వైస్సార్ హెల్త్ క్లినిక్ ,17.5 లక్షలతో రైతు భరోసా కేంద్రం,21 లక్షల రూపాయలు అంచనా విలువతో 3 అంగన్వాడీ కేంద్రాలకు భవన నిర్మాణాల కోసం స్థానిక ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతులు మీదుగా కొబ్బరి కాయ కొట్టి భూమి పూజ చేసి మండల అధికారులు, వైసీపీ నాయకులుతో ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి నిజాయితీ, నిబద్దత తో పనిచేస్తున్నార ని, "నాడు-నేడు " ద్వారా ఏ విధంగా విద్యా విధానం ,పాఠశాలలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చామో అదే రీతిలో వైద్య విధానంలో మార్పులు తీసుకువచ్చే నేపధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నూతన వైద్య భవనాలు, వైద్య విధానాలకు సీఎం వై ఎస్ జగన్మోహన్ రెడ్డి రూపకల్పన చేశారు.అందులో భాగంగా నరసరావుపేట నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో వైస్సార్ హెల్త్ క్లినిక్ ను ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. జగనన్న ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన విలేజ్ క్లినిక్ ల ద్వారా ప్రాధమికంగా చికిత్సానంతరం %్రాఎజ% లకు సిఫార్సు చేస్తారని,బుచ్చిపాపన్న పాలెం గ్రామము నందు బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, ఒసి కాలనీల నందు 3 అంగన్వాడీ కేంద్రాలకు భవనాల నిర్మాణం కోసం శంఖుస్థాపన చేయటం జరిగిందని అన్నారు. మార్చి నెలాఖరులోగా అన్ని నిర్మాణాలు పూర్తి కావాలని ఆదేశించారు. ఇదే గ్రామంలో గతంలో దాదాపు 2 కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టామని తెలియజేసారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఆడపడుచులకు గేదలు, గొర్రెలు పంపిణీ కార్యక్రమం ప్రియతమ ముఖ్యమంత్రి .వై ఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబడుతుందని.రెండవ విడతలో గుంటూరు జిల్లా





నందు ఈ కార్యక్రమం ప్రారంభిస్తారని అన్నారు. మిల్క్ చిల్లింగ్ సెంటర్ లు ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా అమూల్ సంస్థ ద్వారా పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసి ఒక లీటర్ పాలపై గతంలో కన్నా 5/- రూపాయలు ఎక్కువ ధర కు కొనుగోలు చేస్తున్నారని,.ఈ గ్రామంలో బీసీ సోదరులు బీసీ కమ్యూనిటీ హాలునందు 1వ ఫ్లోర్ నిర్మాణం కొరకు విన్నవించగా ఆ నిర్మాణం కొరకు తగు చర్యలు తీసు కునేవిదంగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. 1.20 కోట్లతో మార్కెట్ యార్డ్ నందు డ్రయర్లు ,ప్లాట్ ఫారం ఏర్పాటు చేయటం వలన తడిచిన వంటలు ఆరబోయుటనికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ భవనాల నిర్మాణంను త్వరితగతిన ప్రారంభించి, సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు మరియు స్థానిక నాయకులుకు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తో పాటుగా ,పంచాయతీ రాజ్ ఇంచార్జి డిఇ హరనాథ్ , సీడీపీఓ , మండల అభివృద్ధి అధికారి, మండల రెవెన్యూ అధికారీ, ఏపీఓ లతో పాటుగా మండల వైసీపీ సీనియర్ నాయకులు, బుచ్చిపాపన్న పాలెం గ్రామ స్థానిక నాయకులు, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధ మరియు అనాధ ఆశ్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నందిగామ డిసెంబర్. 10 ప్రజాపాలన : నందిగామ మండలంలోని లచ్చపాలెం గ్రామంలో వీవీఆర్కే ప్రసాద్ శేష సదన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వృద్ధ మరి యు అనాధ ఆశ్రమాన్ని ఎమ్మెల్యే నిర్వాహకులతో క లిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బంధాలు, బంధుత్వాలు మంట గలసిపోతు న్న రోజుల్లో కూడా సాటి మనిషికి అండగా నిలవాలనే గొప్ప ఉ ద్దేశంతో ఏర్పాటుచేసిన ఈ ఆశ్రమాన్ని ప్రారం భించడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. ప్రసాద్ లాంటి గొప్ప వ్యక్తి పేరుతో ఏర్పాటు చేసినఈ ఆశ్రమానికి వ్యక్తిగతంగా ,ప్రభుత్వపరంగా ఎటు వంటి అవసరం వచ్చినా తన వంతు బాధ్యతగా సహాయ ,సహకారాలు అందిస్తానన్నారు.అనంతరం ఆశ్రమా న్ని పరిశీలించి ,వసతి- సదుపాయాలపై నిర్వాహకు లను అడిగి తెలుసుకున్నారు ,ఈ కార్యక్రమంలో త హసిల్దార్ చంద్రశేఖర్ మరియు పలువురు పాల్గొ న్నా రు.

## పౌర సదుపాయాలను పూర్తిగా గాలికి వదిలేసిన వైఎస్ జగన్



### డా.చదలవాడ అరవింద బాబు

నరసరావుపేట. ప్రజాపాలన : స్థానిక నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నియోజకవర్గ ఇంఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ పరిశుభ్రమైన త్రాగునీరు, వాతావరణం అందించడం ప్రభుత్వాల కనీస బాధ్యత, కానీ జగన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా పౌర సదుపాయాలను గాలికి వదిలేసింది. పరిశుభ్రత కాపాడటం, డ్రైనేజ్ ని ఎప్పటికప్పుడు క్లీన్ చేయడం, మంచినీటికి, డ్రైనేజీ వ్యవస్థ కు లింకు లేకుండా చూడటం, ఎప్పటికప్పుడు క్లీన్ చేయించడం,క్లోరినేషన్,బ్లీచింగ్ చేయించడం ప్రభుత్వ బాధ్యత. కానీ వైసిపి ప్రభుత్వం ప్రతి స్కీమ్ను స్కామ్ గా మార్చేసింది. కోవిడ్ సమయంలో గుంటూరులో బ్లీచింగ్ పౌడర్ పేరుతో పనికిరాని శుద్ధ,సున్నం చల్లి ప్రజారోగ్యం లో అవినీతికి పాల్పడ్డారు. ఏలూరులో జరిగిన సంఘటన కూడా జగన్ రెడ్డి ప్రభుత్వ అవినీతికి ప్రతిబింబం. ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి ఏలూరు ప్రజల ఆరోగ్యం, ప్రాణాలకు ముప్పువ వాటిల్లింది. జగన్ రెడ్డి ప్రభుత్వానికి పట్టణాల్లో యూజర్ చార్జీల పెంపు, ఆస్తిపన్ను వగైరా పెంపుదలపై ఉన్న శ్రద్ధ ప్రజా ఆరోగ్యం, ప్రజా సౌకర్యాలు పెంచడంపై లేదు.18 నెలల పాలన లో పనులు,ధరలు పెంచడం ద్వారా ప్రజలపై 70 వేల కోట్ల భారం మోపారు. మరో 1.30 లక్షల కోట్లు అప్పు చేశారు. ఈ 2 లక్షల కోట్లలో భారీగా అవినీతి చేయడం వల్ల ప్రజా సౌకర్యాలు పెంచడంలో జగన్ రెడ్డి వైఫల్యం చెందారు.

## హాస్టల్స్ ప్రారంభించాలని దశల వారిగా ఉద్యమాలకు ఎస్ఎఫ్ఐ పిలుపు




కర్నూలు ప్రజాపాలన : రాయలసీమ యూనివర్సిటీ హాస్టల్స్ ప్రారంభించాలని దశల వారిగా ఉద్యమాలకు పిలుపునిచినట్టు ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. రాయలసీమ యూనివర్సిటీ లో యూనివర్సిటీ నాయకులు ముఖ్య నాయకుల సమావేశాన్ని ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ కార్యదర్శి రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమంలో %ూఖీ×% అధ్యక్షకార్యదర్శులు వెనకటేష్,ప్రకాష్ లు మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీ అధికారులు పేద విద్యార్థులకు చదువును దూరం చేస్తూ,విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నూతనంగా యూనివర్సిటీకి నూతన వీసీ గారు వచ్చినా కూడా పేద విద్యార్థులకు చదువును దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.యూనివర్సిటీ హాస్టల్స్ ను ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ దశల వారిగా ఉద్యమాలకు పిలుపునిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షకార్యదర్శులు వెంకటేష్,ప్రకాష్,యూనివర్సిటీ కార్యదర్శి రామకృష్ణ, లోకేష్, నాగరాజు, వినయ్,ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.




## గాజులదీన్నే ప్రాజెక్ట్ నీటి లీకేజీపై చర్యలు చేపట్టాలి : రేఖగౌడ్



గోనెగండ్ల ప్రజాపాలన : గాజులదీన్నే ప్రాజెక్టు గేట్లలో గత వారం రోజులుగా నెలకొన్న నీటి లికేజీ నివారణకై అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని జనసేనపార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ తెలిపారు, ఈ సంధర్బంగా గురువారం రోజు ఏర్పాటు చేసిన సమావేశంలో రేఖగౌడ్ మాట్లాడుతూ ప్రాజెక్ట్ నిర్మించి దాదాపు 40 ఏళ్ళు అవుతున్న పాలకులు నేటి వరకు ఆధునీకికరణ పనులు చెయ్యక నిర్లక్ష్యం చెయ్యడంతోనే ఇలాంటి పరిస్థితులు వచ్చాయని పాలకులు చేస్తున్న నిర్లక్ష్యాలకు రైతులు భయపడుతూ పంటలు పండించుకొనే పరిస్థితి రావడం సిగ్గుచేటన్నారు, వేల ఎకరాలకు సాగునీరు అందిస్తూ వేసవిలో కర్నూలు జిల్లా ప్రజల దాహార్తిని తీర్చే గాజులదీన్నే జలాశయనికి ఇలాంటి పరిస్థితులు వచ్చేంత వరకు పట్టించుకోకపోవడం దారుణమన్నారు, గాజులదీన్నే ప్రాజెక్ట్ గేట్ల నుంచి వస్తున్న నీటి లీకేజీ గురించి చర్యలు చెప్పట్టి వేసవిలో రైతులు వేసుకునే పంటలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు, తేలికపాటి నీటి లీకేజీ అని అజాగ్రత్త వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నియోజకవర్గ మీడియా ఇంచార్జి గానిగ బాషా, మండల ప్రధాన కార్యదర్శి రామంజి నేయులు, సమన్వయకర్త ఖాసింవలి, కార్యదర్శులు, భాస్కర్, షఫీ, సుబాన్,పాల్గొన్నారు,



## అంగన్‌వాడీ కార్యకర్తకు సంజాయిషీ ఉత్తర్వు జారీ




ప్రజాపాలన పొన్నూరు: అంగన్‌వాడీ కార్యకర్తకు సంజాయిషీ ఉత్తర్వులు జారీ చేసినట్లు సీడీపీఓ వెంకట రమణ విలేకరులకు తెలిపారు. పట్టణంలోని 5వ వార్డు అంగన్‌వాడీ సెంటర్ కార్యకర్తపై ఆరోపణలు వచ్చాయని , వాటి పై సూపర్‌వైజర్‌ను విచారణ చేయాలని ఆదేశించామన్నారు. విచారణలో ఆ సెంటలోని అంగన్ వాడీ సెంటర్‌లో పిల్లలకుప్రభుత్వం ఇస్తున్న గుడ్లు, పౌష్టికాహారం వారికిచేరడం లేదనే ఆరోపణలు వచ్చాయని చెప్పారు. విచారణలో గుడ్లు ఇవ్వకపోవడం వల్ల లబ్ధిదారులు గట్టిగా అడగడంతో డబ్బులు ఇచ్చినట్లు తెలిందన్నారు. 6 నెలల నుంచి 3 సత్సరాలు ఉన్న పిల్లలు 33 మంది, 8 సంవత్సరాల నుండి సంవత్సరాలు ఉన్న పిల్లలు 23 మంది ఉన్నట్లు రికార్డు నమోదు చేశారని వారిలో ఇద్దరు పిల్లలు చాలా కాలం నుంచి రేషన్, గుడ్లు, పౌష్టికాహార పదార్థాలు తీసుకోకుయినా తీసుకున్నట్లు రికార్డులో నమోదు చేశారని విచా రణలో బయట పడిందని తెలిపారు. దీంతో జీఓ నంబర్ 42ప్రకారం చర్యలు ఎందుకు తీసుకోకుడదో లిఖిత పూర్వగా తెలపాలని సంజాయిషీ ఉత్తర్వులు జారీ చేశామని సీడీపీఓ చెప్పారు. మెమో కు ఏవిధమైన సమాధానం ఇస్తుందో పరిశీలించి జిల్లా అరులకు నివేదిక పంపుతామన్నారు.

## టిడిపి పార్లమెంట్ రైతు కార్యదర్శి గా బొర్రు



ప్రజాపాలన పొన్నూరు : తెలుగుదేశంపార్టీ గుంటూరు పార్లమెంటరి తెలుగు రైతు ప్రధాన కార్యదర్శిగా పొన్నూరు పార్టీ మండల అధ్యక్షుడు బొర్రు రామారావు నియమితులయ్యారని గురువారం కార్యాలయం వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి సమక్షంలో బాధ్యతలు స్వీకరించిన ట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు రామారావు కు అభినందనలు తెలియ జేశారు.

## హ్యాండ్స్ అప్ కంఫాషన్ ఆధ్వర్యంలో ట్రై సైకిల్, పోషక ఆహారం పంపిణీ




నరసరావుపేట ప్రజాపాలన : స్థానిక హాట్సాఫ్ కంపాషన్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు విజయ బెంజిమెన్ ఆరో వర్ధంతి సందర్భంగా ట్రై సైకిల్ , పోషక ఆహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక స్వచ్ఛంద సేవ ఆఫీస్ లో గురువారం 4 ట్రై సైకిల్ సైకిళ్లను, 40 మంది నిరుపేద కుటుంబాలకు పోషకాహారం పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట టూ టౌన్ సిఐ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ కృష్ణయ్య మాట్లాడుతూ నీరు పేదలకు సహాయం చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు.సంస్థ వ్యవస్థాపకులు కీర్తిశేషులు టి. విజయ బెంజిమెన్ ఆశయాలు కొనసాగిస్తూ సంస్థ ద్వారా చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. అనంతరం ట్రై సైకిల్ పంపిణీ చేశారు . ఈ సందర్భంగా సమస్త డైరెక్టర్ ఆనంద్ బెంజిమెన్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి ఆసరాగా ఉంటూ వీలైనంత వరకు సహాయ సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రెబ్బని ఖాన్, డాక్టర్ అంకినిడు ప్రసాద్, జాన్ పీటర్ సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

**అయితే రండి, కదలి రండీ**

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# ప్రజాపాలన

## సంపాదకీయం

**శుక్రవారం 11, డిసెంబర్ 2020**


# ప్రాంతీయ పార్టీలకు సవాల్!

తన మిత్రపక్షాలన్నింటినీ పూర్తిగా అణచి వేయడానికి బీజేపీ సిద్ధంగా ఉంది. సమాజాన్ని సజాతీయం చేయాలన్నది ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యంగా ఉంది. వైవిధ్య భరితమైన సామాజిక, సాంస్కృతిక, ప్రాంతీయ గుర్తింపులన్నీ హిందూత్వ కారణంగా పొగచూరి పోతున్నాయి. ఇది ప్రాంతీయ పార్టీల మనుగడకు ముప్పుగా పరిణమిస్తోంది. ఇటీవలే ముగిసిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో బీజేపీ చాలా తీవ్ర స్థాయిలో ప్రచారం సాగించింది. దుబ్బాక ఉప ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)ని ఓడించి కైవసం చేసుకున్న విజయంతో బీజేపీ అత్యంత విషపూరితమైన మత ప్రచారాన్ని నిర్వహించింది. ఈ ప్రచార పర్వంలో అమిత్ షా నుంచి ఆదిత్యనాథ్ వరకు జాతీయ స్థాయి నాయకత్వం అంతా పాల్గొంది. టీఆర్ఎస్‌కు, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వ్యతిరేకంగా బీజేపీ ఈ ప్రచారాన్ని సాగించింది. వంశ పారంపర్య రాజకీయాలు నడుపుతున్నారని, అవినీతికి పాల్పడ్డారని, గత అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఎఐఎంఐఎంతో పొత్తు పెట్టుకుని ముస్లింల పట్ల బుజ్జగింపు ధోరణులకు దిగారని వారిపై ఆరోపణలు చేసింది. ఇక్కడ బీజేపీ ఉద్దేశ్యం చాలా స్పష్టంగా ఉంది. తాముొక్కరమే ప్రత్యామ్నాయమని చెప్పడానికి గానూ టీఆర్ఎస్, దాని అధినేతలను లక్ష్యంగా చేసుకోవడానికి ఈ కార్పొరేషన్ ఎన్నికలను బీజేపీ ఉపయోగించుకుంది. టీఆర్ఎస్, దాని నాయకత్వం ఈ దాడికి విస్మయ పడినట్లయితే తమను తామే నిందించుకోవాల్సి ఉంటుంది. 2014లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మోడీ ప్రభుత్వాన్ని వ్యతిరేకించరాదన్న వైఖరిని టీఆర్ఎస్ అనుసరించింది. పార్లమెంట్‌లో అనేక ప్రజాస్వామ్య వ్యతిరేక చట్టాలకు మద్దతిచ్చింది. అంతే కాదు, బీజేపీ హిందూత్వ ఎజెండా గురించి ఉద్దేశ్యపూర్వకంగానే మౌనం పాటించింది. ఇందులో ఒకే ఒక్క మినహాయింపు ఏమిటంటే పౌరసత్వ సవరణ బిల్లుకు మాత్రం తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేసింది.

ఇప్పటికే అధ్వాన్న స్థితిలో వున్న కాంగ్రెస్‌పై తన ఆగ్రహావేశాలను వ్యక్తం చేయడంపైనే మొత్తంగా దృష్టి కేంద్రీకరించిన టీఆర్ఎస్ తెలంగాణలో బీజేపీ మరింత ముందుకెళ్ళడానికి అనుమతించింది. 2019 లోక్‌సభ ఎన్నికలు ఆనాడే ఒక హెచ్చరికను ఇచ్చాయి. తెలంగాణలో బీజేపీ నాలుగు సీట్లను గెలుచుకుంది, దాదాపు 20శాతం ఓట్లను పొందింది. టీఆర్ఎస్ ఎదుర్కొంటున్న ఇటువంటి సంకట పరిస్థితులనే ఇతర ప్రాంతీయ పార్టీలూ ఎదుర్కొంటున్నాయి. అధికారంలో వున్నా లేకపోయినా ప్రాంతీయ పార్టీలన్నింటిది ఇదే తీరు. ప్రజల్లో తమకు గల మద్దతును తుడిచి పెట్టేందుకు లేదా హిందూత్వ శక్తులకు లొంగి ఉండే మిత్రపక్షాలుగా తమని మిగిలేలా చేయగల ముప్పును ప్రాంతీయ పార్టీలు ఎదుర్కొంటున్నాయి. ప్రాంతీయ పార్టీల్లో చాలా వరకు స్వభావరీత్యా లౌకిక పార్టీలుగానే ప్రకటించుకున్నా, వాటి అవకాశవాదం, తరచుగా రాష్ట్ర రాజకీయాల కారణంగా గత రెండు దశాబ్దాల కాలంలో ఏదో ఒక సమయంలో బీజేపీతో లేదా ఇతరులతో పొత్తు పెట్టకుంటూనే వచ్చాయి. ఆర్‌జేడీ, సమాజ్‌వాది పార్టీలను మినహాయిస్తే, ఈ పార్టీలన్నీ వివిధ సమయాల్లో బీజేపీతో పొత్తు పెట్టుకున్నాయి. ఈ పార్టీలకు ఏమైందన్నది అసోం గణపరిషత్‌ను చూస్తే చక్కగా అర్థమవుతుంది. 2001 అసెంబ్లీ ఎన్నికల్లో ఏజీపీ మొదటసారిగా బీజేపీతో పొత్తు పెట్టుకుంది. అప్పటి నుంచి బీజేపీతో పొత్తు పెట్టుకుని, పెట్టకోకుండా సాగించిన రాజకీయాలతో ప్రజల్లో తనకు గల పునాదిని నెమ్మదిగా పోగొట్టుకుంటూ వచ్చింది. ఇక చివరగా మొత్తం బీజేపీ పరమైపోయింది. ప్రస్తుతం అసోంలోని బీజేపీ నేతృత్వ ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగా ఉన్న శర్వానంద సోనోవాల్ గతంలో ఏజీపీ నాయకుడే. 2011లో ఆయన బీజేపీకి ఫిరాయించారు. ఈనాడు ఏజీపీ పరిస్థితి చాలా పేలవంగా వుంది. బీజేపీ ప్రభుత్వంలో కేవలం భాగస్వామిగా కూర్చోవడం తప్ప మరో పాత్ర లేకుండా పోయింది. ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగుదేశం, ఉత్తరప్రదేశ్ లోని బహుజన సమాజ్ పార్టీలు బీజేపీతో పొత్తు పెట్టుకుని మూల్యం చెల్లించుకున్నాయి. గత లోక్‌సభ ఎన్నికలు ముందుగా బీజేపీతో తెలుగుదేశం సంబంధాలు తెగతెంపులు చేసుకున్నపుడు కొద్దిమంది ఎంపీలు బీజేపీకి ఫిరాయించడం చూశాం. గతంలో బీజేపీతో ఉన్న పొత్తు వల్ల దళితులు, బహుజనుల వాణిగా బీఎస్‌పీకి ఉన్న పేరు ప్రతిష్ఠలు క్షీణించాయి. పశ్చిమబెంగాల్‌లోని తణమూల్ కాంగ్రెస్ వాజ్‌పేయి ప్రభుత్వంలో భాగస్వామి, 1999 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీతో పొత్తు పెట్టుకుంది. తీవ్రంగా భయానక పరిస్థితులను సృష్టించ డం ద్వారా, వామ పక్షాలపై భౌతిక దాడు లకు దిగడం ద్వారా బీజేపీ ఎదుగుదలకు వీలు కల్పించింది. బెంగాల్ రాజకీయాల్లో మతోన్మాద భూతాన్ని పెంచి పోషించిన తర్వాత మమతా బెనర్జీ అప్పుడు బీజేపీ ప్రభుత్వంలో మంత్రిత్వ శాఖలను పొందింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజూ జనతాదళ్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌మోహన్ రెడ్డి వైఎస్‌ఆర్‌సిపి ప్రభుత్వం కేంద్రంలోని మోడీ సర్కార్‌కు సహకారం అందిస్తున్నాయి. పార్లమెంట్ చివరి సమావేశంలో ఆమోదించిన మూడు వ్యవసాయ బిల్లులతో సహా మోడీ సర్కార్ తీసుకు వచ్చిన ప్రధానమైన చట్టాలన్నింటికీ వారు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో మద్దతిస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌పై పోరాడడం ద్వారా అనేక ప్రాంతీయ పార్టీలు వద్ధి చెందాయి. కాంగ్రెస్‌ను ఓడించడం ద్వారా అనేక పార్టీలు అధికారంలోకి వచ్చాయి. డీఎంకె, టీడీపీ, ఏజీపీ, బీజేడీ, అకాలీలు ఇవన్నీ ఈ కోవ లోకే వస్తాయి. బీజేపీ గుత్తాధిపత్య శక్తిగా ఆవిర్భవించినప్పటికీ డీఎంకె మినహా ఈ పార్టీలన్నీ కొత్త వాస్తవిక పరిస్థితులకు అనుగుణంగా తమని తాము మార్చుకోలేకపోతున్నాయి. ఇంకా పాత రాజకీయాల చట్రపరిధ్దిలోనే కొట్టుకుం టున్నాయి. ఫలితంగా, ఈ రాష్ట్రాల్లో పలువాటిల్లో కాంగ్రెస్ క్షీణించడంతో సంబంధిత ప్రధాన ప్రాంతీయ పార్టీ నుండి పెద్దగా ప్రతిఘటన లేకుండానే బీజేపీ ఈ ఖాళీని భర్తీ చేయగలుగు తోంది. అంటే తమ పాత శత్రువు కాంగ్రెస్‌తో ఈ ప్రాంతీయ పార్టీలు చేతులు కలపాలని కాదర్థం. బీజేపీని తమ ప్రధాన ప్రత్యర్థిగా గుర్తించి, దానికి వ్యతిరేకంగా పని చేయాలని అర్థం. కేంద్రంలోని నిరంకుశ బీజేపీ ప్రభుత్వాన్ని వ్యతిరేకించరాదన్న తమ వైఖరి కారణంగానే నలు వైపుల నుంచి బీజేపీ పాల్పడుతున్న దాడులకు లక్ష్యాలుగా మారుతున్నారు. మోడీ ప్రభుత్వంతో రాజీ పడిపోయి హిందూత్వ రాజకీయాలను ప్రతిఘటించడానికి తిరస్కరిస్తున్న ప్రాంతీయ పార్టీలు ఒక విషయాన్ని గుర్తించాల్సి వుంది. బీజేపీతో పొత్తు పెట్టుకుని, మోడీ ప్రభుత్వంలో భాగస్వామిగా వున్న ప్రాంతీయ పార్టీలకు ఏ గతి పట్టిందో తెలుసుకుని వాటి నుంచి గుణపాఠాలు నేర్చుకోవాలి. ఎన్‌డీఏలో దీర్ఘకాలం మిత్రులుగా వున్న శివసేన, అకాలీదళ్... ప్రభుత్వం నుంచి, పొత్తు నుంచి బయటకు వచ్చేశాయి. నితీష్ కుమార్‌ను బలహీనపరిచేందుకు ఎన్‌డీఏ మరో మిత్రపక్షమైన లోక్ జనశక్తి పార్టీని బీజేపీ ఉపయోగించడంతో బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో జెడి(యు), నితీష్ కుమార్‌ల ప్రభావం తగ్గింది. తన సంపూర్ణ గుత్తాధిపత్యాన్ని స్థాపించుకునేందుకు బీజేపీ సిద్ధంగా ఉంది. తన మిత్రపక్షాలన్నింటినీ పూర్తిగా అణచివేయడానికి సిద్ధంగా ఉంది. సమాజాన్ని సజాతీయం చేయాలన్నది ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యంగా ఉంది. వైవిధ్య భరితమైన సామాజిక, సాంస్కృతిక, ప్రాంతీయ గుర్తింపులన్నీ హిందూత్వ కారణంగా పొగచూరి పోతున్నాయి. ఇది ప్రాంతీయ పార్టీల మనుగడకు ముప్పుగా పరిణమిస్తోంది. ఇక్కడ ప్రాంతీయ పార్టీలు ఎంచుకోవాల్సిన మార్గం ఏంటనేది చాలా స్పష్టంగా వుంది. రాజకీయంగా, సైద్ధాంతికంగా బీజేపీ–ఆర్ఎస్ఎస్‌పై పోరు సల్పడం లేదా, లొంగిపోయి, కనిపించకుండా పోవడమో తేల్చుకోవాలి. ప్రజాస్వామ్యం, ఫెడరలిజం కాపాడడం కోసం ప్రాంతీయ పార్టీలకు కీలకమైన అవకాశం ఉంది.

# మానవ హక్కులు-మనువాదులు

ఐక్యరాజ్య సమితి 1948లో డిసెంబరు 10వ తేదీన ప్రపంచ మానవ హక్కుల దినంగా ప్రకటించింది. అప్పటి నుండి అనేక దేశాల్లో మానవ హక్కులకు ప్రాచుర్యం లభిస్తోంది. 1945లో రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిశాకే మానవ హక్కుల దినోత్సవం జరపాలన్న ప్రకటన వచ్చింది. శాంతి నెలకొల్పాలన్న ఆకాంక్ష కూడా ఈ ప్రకటనలో ఇమిడి వుంది. ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచ పటం మీద అనేక సోషలిస్టు ప్రజాస్వామ్య దేశాల ఆవిష్కరణ జరిగింది. అయినా వివిధ దేశాల లోపల బయట కూడా మానవ హక్కుల 'హననం' జరుగుతూనే ఉంది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత మరో ప్రపంచయుద్ధం రాలేదు. హమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నాం. అయినప్పటికీ వివిధ దేశాల మధ్య ఉద్రిక్తతలు తలెత్తాయి. అవి స్థానిక యుద్ధాలకు దారితీశాయి. ఆర్థికంగా బలమైన దేశాలు, బలహీనమైన దేశాలపై యుద్ధాలు చేశాయి. దండయాత్రలే చేశాయని చెప్పవచ్చేమో. దక్షిణ అమెరికా దేశాలలోని సహజ వనరులను కొల్లగొట్టేందుకు అమెరికా ప్రత్యక్షంగాను, పరోక్షంగాను పెట్టే తంపులు... చేసే దాడులు...ఇరాక్‌పై యుద్ధం, పాలస్తీనా పై ఇజ్రాయిల్ దురాక్రమణ వగైరాలు మనం చూస్తున్నాం కదా! ఇదిలా ఉంటే మతం పేరుతో జరిగే దాడులు, దౌర్జన్యాలు ప్రజల జీవితాలను చిందర వందర చేస్తున్నాయి. రోహింగ్యాల సమస్య అదే కదా? బర్మాలో పుట్టి పెరిగిన 'రోహింగ్యా'లు సొంత గడ్డ నుండి తరమబడి పక్కన ఉన్న బంగ్లాదేశ్ లోనూ, మన దేశంలోనూ తలదాచుకున్నారు. ప్రపంచ వ్యాప్తితంగా ఇటువంటి ఉదాహరణలు చాలానే ఉన్నాయి. ఈ ఆధునిక కాలంలో కూడా మానవ హక్కులు ఉల్లంఘన పెరుగుతోంది. మరోవైపు హక్కులు ఉద్యమానికి ప్రాధాన్యత పెరుగుతోంది. ఇదిలా వుండగా, ధనిక పేద తారతమ్యాలు పెరుగుతున్నాయి. వేల సంవత్సరాల మానవాభివృద్ధి ఫలాలు కొన్ని దేశాలకు, కొన్ని ప్రాంతాలకు, కొన్ని సామాజిక తరగతులకు మాత్రమే దక్కుతున్నాయి. ఆఫ్రికా, దక్షిణ అమెరికా, ఆసియా ఖండాల్లో అనేక దేశాలు పేదరికంలో కూరుకుపోయాయి. మన దేశంలో కూడా దళితులు, మైనారిటీలు, మహిళలు, ఇంకా బలహీన వర్గాలు అభివృద్ధి ఫలాల నుండి నెట్టివేయబడుతున్నారు. ప్రపంచబ్యాంకు ఆర్థిక విధానల వల్ల అనేక దేశాల్లో ఈ అసమానతలు ఇంకా ఇంకా పెరుగుతున్నాయి. ఈ అణగారిన వర్గాలు ఎంత కాలం ఓర్చుకుంటాయి? గదిలో పెట్టి కొడితే పిల్లి కూడా తిరగబడుతుంది. ప్రజలు తిరగబడ్డ ప్రతిసారీ ప్రభుత్వాలు దాడులు చేస్తున్నాయి. మానవ హక్కులూ లేవు. మట్టి గడ్డలూ లేవు. రాజధానిలో లక్షలాది మంది రైతుల పోరాటం ఇదే పాఠం చెప్తోంది. అంగ వైకల్యాన్ని సైతం లెక్క చేయకుండా జనం కోసం నిలబడ్డ డా॥ సాయిబాబు, స్టాన్‌స్వామి వంటి ఎందరో మేధావులు జైళ్ళలో మగ్గుతున్నారు. 1948లో మానవ హక్కుల ప్రకటనను అంకురార్పణ జరిగిందనుకున్నాం. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలు లోకి వచ్చింది. డా॥ బి.ఆర్.అంబేద్కర్ మేధస్సు, ప్రజాతంత్ర భావాలు, అంతర్జాతీయంగా పౌరహక్కుల కోసం సాగిన పోరాటాల ఫలితంగా మన రాజ్యాంగంలో పౌర ప్రాథమిక హక్కులకు గ్యారంటీ లభించింది. కుల, మత, జాతి, లింగ, ప్రాంతీయ భేదాలు లేకుండా ప్రజలందరికీ మానవ హక్కులు కల్పిస్తూ ఐక్యరాజ్యసమితి ప్రకటన చేసింది. భారత రాజ్యాంగం ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించింది. జీవించే హక్కును ప్రాథమిక హక్కుల్లో చేర్చింది. తాము చేసిన రాజ్యాంగానికి తామే తూట్లు పొడిచే పాలకులు అధికార పీఠాలను ఆక్రమించారు. తరతరాలుగా ప్రజల హక్కుల కోసం చేసిన పోరాటాల ఫలితాలు, త్యాగాలు వెనక్కి పోతాయన్న భయం ఆవరించింది. డిసెంబరు 6న డా॥ అంబేద్కర్ వర్ధంతి. బాబ్రీ మసీదును కూల్చివేసిన దుర్దినం కూడా అదే. భారత ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ బాబ్రీ మసీదు కూల్చివేత. అంతకన్నా పెద్ద మచ్చ సుప్రీం కోర్టు తీర్పు. మసీదు కూల్చివేతలో పాల్గొన్న, ప్రోత్సహించిన వారిని నిర్దోషులుగా ప్రకటిస్తూ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు...కళ్ళకు గంతలు కట్టుకున్న న్యాయ దేవతే న్యాయాన్ని నిరాకరించిన వైనాన్ని తెలియజేస్తోంది. భారత రాజ్యాంగాన్ని అది మనకందించిన సమాన హక్కుల్ని కాపాడుకోవడం మన అవసరం. కుల, మత సంప్రదాయాలతో నిమిత్తం లేకుండా వివాహం చేసుకోవాలనుకునే వారికి, ప్రత్యేక వివాహ చట్టం 1956 లోనే వచ్చింది. అప్పటికి ఇప్పటికీ ఎంతో తేడా. నాడు జనంలో ఎక్కువమంది నిరక్షరాస్యులు. మూఢనమ్మకాలు ఎక్కువ. కులాలు, మతాలుగా సమాజం చీలిపోయింది. మరి నేడో! పట్టణాల్లో జనం పెరి. పక్కింటి వాళ్ళదే కులమో. ఎదురింటి వాళ్ళదే కులమో చెప్పందే తెలియదు. కలిసి బతుకుతున్నారు. కలిసి పని చేసుకుంటున్నారు. యువతీ యువకులు ఇష్టపడి కులాంతర వివాహాలు చేసుకుంటున్నారు. సమాజంగా అంగీకారం దిశగా అడుగులు వేస్తోంది. మరి పాలకులో? ప్రజల హక్కుల్ని పక్కకు నెట్టి కులతత్వాన్ని ప్రతిష్టించేవారు, స్త్రీల హక్కుల్ని భగం చేసే వారు పీఠాలనెక్కారు. రాజ్యాంగం వద్దు. మను ధర్మం ముద్దు అంటున్నారు. ప్రజల్ని ముందుండి నడిపించాల్సిన పాలకులు వెనక్కి నడిపిస్తున్నారు. నడిచే పాదాలు ముందడుగు వేస్తాయి. కాని, 'లవ్ జిహాద్' పేరుతో కులాంతర, మతాంతర వివాహాలు చేసుకొంటే జైల్లో పెడతానని హూంకరిస్తున్నాడు యోగి ఆదిత్యనాథ్. అందుకు చట్టాలు తెచ్చాడు. అది రాజ్యాంగానికి విరుద్ధం కదా. ఈ యోగి చెప్పే పురాణాలే చూద్దాం. ప్రేమ వివాహాలు, స్వయం వరాలు గత చరిత్రలో పురాణాల్లో లేవా? రావణున్ని వరించిన మండోదరి ఎవరు? కృష్ణుని వరించిన రుక్మిణి, సత్యభామ, జాంబవతిదే కులం? భరతునికి జన్మనిచ్చిన శకుంతలది ఏ కులం? వేద వ్యాసునికి జన్మనిచ్చిన సత్యవతి ఎవరు? కృష్ణుని భక్తురాలు మీరాబాయి ఎవరు? జనం ఆరాధించే షిర్డీ సాయి బాబాది ఏ కులం? ఇంకా చెప్పుకుంటే పోతే చాలానే ఉన్నాయి. కాని వాటిని పకక్కనబెట్టి పురాణాల పేరుతో ప్రజల్లో మూఢవిశ్వాసాలను పెంచుతున్నారు హిందూత్వవాదులు. దళితులు, మైనారిటీల మీద, స్త్రీల మీద హింస దాడులు నిత్యం జరగడం చూస్తున్నాం.

హత్రాస్ ఘటనతో లోకం కంగుతిన్నది. ఇవన్నీ యాధృచ్ఛికంగా జరుగుతున్న ఘటనలు కాదు. 'నస్త్రీ స్వాతంత్ర్య మర్హతి' అంటున్న మను ధర్మం పాటించే పాలకులు ఉండబట్టి...పుండు మీద కారం చల్లినట్లు బాధిత స్త్రీల నడవడి, వస్త్రధారణలపై నాయకుల కారుకూతలు రాజ్యాంగ హక్కులను భగం చేస్తున్నాయి. వందలు వేల సంవత్సరాలుగా సాధారణ జనం పోరాటం చేసి సాధించుకున్న సామాజిక సమాన హక్కుల్ని, పౌర ప్రజాస్వామిక హక్కుల్ని వెనక్కి పంపి...ఈ సమాజాన్ని బానిసత్వం దిశగా నెట్టే ప్రయత్నాలు పకడ్బందీగా జరుగుతున్నాయి. సతి దురాచారానికి–బాల్య వివాహాల నిరోధానికి, వితంతు పునర్వివాహాల కోసం ఉద్యమాలు సాగిన ఈ గడ్డ...మతం, కులం పేరుతో స్త్రీని కట్టు కొయ్యకు కట్టేసిన పశువుగా పరగణించే ప్రయత్నాలను మనువాదులు సాగిస్తున్నారు. ఈ దుస్థితిని ఎండగడదాం! చీకటిని తరిమేద్దాం. మహిళల హక్కులు మానవ హక్కులే అని ప్రకటిద్దాం!

# రైతాంగానికి జేజేలు

భారత్‌బంద్ అత్యంత జయప్రదంగా జరిగింది. ఢిల్లీ ముట్టడి రైతాంగ ఉద్యమానికి కొత్త ఊపునిచ్చింది. 13 రోజులు కుటుంబాలకు కుటుంబాలు తరలివచ్చి ఢిల్లీ శివారు రోడ్లను బంధించారు. కందకాలు, బారికేడ్లు ప్రజల ఆగ్రహం ముందు ఆటంకాలుగా నిలువలేకపోయాయి. రహదారులే ఉద్యమానికి శిబిరాలయ్యాయి. రైతులు తమ నిత్యావసరాలు, పౌర సదుపాయాలు సమకూర్చుకొని రోడ్లపై బైఠాయించిన తీరు ప్రభుత్వానికి హెచ్చరికైంది. రైతుల మనుగడక,? దేశం సాధించుకున్న ఆహార స్వయం పోషకత్వానికి ప్రమాదంగా పరిణమించిన మూడు చట్టాలు రద్దు కావాలన్న నినాదం వందల సంఖ్యలో రైతు సంఘాల్ని ఏకం చేసింది. రాజకీయ అనుబంధాలు ఏమైనా రైతాంగ ప్రయోజనాలు ముఖ్యమన్న నినాదం మారు మోగింది. చర్చలు జరిపినా చట్టాల రద్దును ప్రభుత్వం నిరాకరించడంతో బంద్ అనివార్యమైంది. జమ్మూ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు రైతులు స్పందించారు. ఆర్థికమాంద్యం, వ్యవసాయ ఉత్పత్తులకు ధరల నిరాకరణ, కరోనా వైపరీత్యం, ప్రజల ఆదాయాలు అడుగంటిన నేపథ్యం భూమిక కాగా కాకుల్ని కొట్టి గద్దలకేసినట్లు మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు రైతాంగ ప్రయోజనాల్ని బలి చేయడానికి పూనుకుంది. ఈ దుర్మార్గపు దాడిని ప్రతిఘటించడానికి రైతాంగం సమాయత్తమైంది. 62 లక్షల కోట్ల వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపారం ఈ దేశంలో ఉందని అంచనా. దానిపై కార్పొరేట్ల దేగ కన్ను పడింది. మోడీ ప్రభుత్వం చేసిన పార్లమెంటు చట్టాలతో కార్పొరేట్లు ఎంతైనా నిల్వ చేసుకోవచ్చు. ఒకే దేశం ఒకే మార్కెట్ విధానంతో మద్దతు ధర మాయమై రైతులపాలిటి శాపంగా, కార్పొరేట్లకు వరంగా మారనుంది. కోట్లాది రైతులున్న దేశంలో పట్టుమని పది మంది కూడా ఉండని కార్పొరేట్లు కూడబలుక్కొని రైతుల్ని కొల్లగొట్టరాదన్నదే ఈ ఉద్యమానికి ప్రేరణ అయ్యింది. కార్మికవర్గం పెద్ద ఎత్తున ఈ బంద్ జయప్రదం చేసేందుకు తోడయింది. మోడీ వ్యవసాయ సంస్కరణలకు వ్యతిరేకంగా రోడ్డు మీదకు వచ్చిన రైతాంగానికి ఈ సందర్భంగా జేజేలు. 13, 14 రోజులు రైతాంగ బైఠాయింపు, డిసెంబర్ 8 బంద్– ఇదే ట్విట్టర్‌లో ట్రెండింగ్ అయింది. యువత, చదువుకొన్నవారు రైతులకు మద్దతుగా చాలా సానుకూలంగా స్పందించారన్న వార్తలు వచ్చాయి. డిసెంబర్ 7 సాయంకాలానికి మేధావులు, వివిధ సామాజిక తరగతులు బంద్‌కు బాసటగా నిలిచారన్న ప్రచారం ఊపందుకున్నది. ఏ పార్టీలైతే సెప్టెంబర్‌లో పార్లమెంటులో 3 చట్టాలకు అనుకూలంగా ఓటేశారో ఆ పార్టీలు సైతం బంద్ సందర్భంగా సానుకూలంగా స్పందించక తప్పలేదు. పార్లమెంటులో వామపక్షాలు చాలా కాలంగా కార్పొరేట్‌ల ఆర్థిక విధానాలను ప్రతిఘటిస్తూ వచ్చాయి. కాని ఆనాడు వాటితో గొంతు కలిపిన పార్టీలు చాలా తక్కువ. కాని రైతన్నలు ఒక్కుమ్మడిగా కదిలాక నేడు స్వేచ్ఛా మార్కెట్ పేరుతో తెచ్చిన వ్యవసాయ బిల్లుల్ని వామపక్షాలేగాక ఇతర ప్రాంతీయ పార్టీలు, శక్తులు, సంస్థలు వ్యతిరేకించడమో, ప్రతిఘటించడమో జరిగింది. ఇదే ఈనాటి బంద్‌లో ప్రత్యేకత. నవంబర్ 11న సెంటర్ ఆఫ్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ అన్న సంస్థ దేశంలో తాజా ఆర్థిక పరిస్థితుల్ని విశ్లేషించింది. స్టాక్ మార్కెట్‌లో ఉన్న 1897 లిస్టెడ్ కంపెనీల బ్యాలెన్స్ షీట్లను అధ్యయనం చేసింది. 2019తో పోల్చితే 2020 లో ఈ లిస్టెడ్ కంపెనీల ఆదాయాలు పెద్ద ఎత్తున పెరిగాయి. 2019లో లక్ష కోట్లు వీటి ఆదాయాలుగా ఉంటే 2020 సెప్టెంబర్‌లో వీటి ఆదాయాలు లక్షా 44 కోట్లకు పెరిగింది. ప్రజలందరి ఆదాయాలు పడిపోతున్న రోజుల్లో కార్పొరేట్ కంపెనీల ఆదాయాలు పెరిగాయి. కరోనా వైపరీత్యం ఉపాధిని కబళించి ప్రజల ఆదాయాల్ని దెబ్బతీసింది. ప్రజల ఆదాయాల క్షీణత 2020 మొదటి త్రైమాసికంలో 24 శాతం, రెండవ త్రైమాసికంలో 10 శాతం వరుసగా వృద్ధి రేటు పడిపోయింది. ఈ కాలంలోనే కార్పొరేట్ల ఆదాయాలు పెరిగాయి. ఉద్యోగుల సంఖ్య తగ్గించడం, పని భారం పెంచడం, వేతనాల కోత వీటికి తోడు ప్రభుత్వం ప్రకటించిన ఉద్దీపన పథకాలు కార్పొరేట్ల కొమ్ముగాశాయి. దీంతో లక్ష కోట్ల నుండి లక్షా 44 కోట్లకు కార్పొరేట్లకు లాభాలు పెరిగాయి. ఈ బంద్ ఇంత పెద్ద ఎత్తున జయప్రదం కావడానికి ఆర్థిక వ్యవస్థలో ఈ పరిణామాలు కూడా తోడయ్యాయి.కార్మిక చట్టాలకు తెచ్చిన సవరణలు కూడా కార్మిక వర్గాన్ని స్పందింపజేశాయి. ఇది కూడా వర్తమాన పరిణామాల్ని వేగిరపర్చింది. రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలు వైఎస్‌ఆర్‌సిపి, తెలుగుదేశం రైతు వ్యతిరేక బిల్లులకు పార్లమెంటులో అనుకూలంగా ఓటేశాయి. సెప్టెంబర్ నుండి ఈ బిల్లులు రైతుల పాలిట ఉరితాళ్ళని ఆందోళన సాగుతున్నా రాష్ట్రంలో ఈ పార్టీలు తమ విధానాల్ని పున:పరిశీలన చేయలేదు. భారీ స్థాయిలో ఢిల్లీ దిగ్బంధనం, ఆందోళన ఆఖరికి ఎన్‌డిఎ కూటమిలో చీలికలకు కారణమయ్యాయి. అకాలీ పార్టీ విడగొట్టుకోవడమేగాదు, హర్యానాలో జననాయక్ జనతా పార్టీ, రాజస్థాన్‌లో రాష్ట్రీయ లోక్ తాంత్రిక్ పార్టీ ఎన్‌డిఎ లో భాగస్వాములుగా ఉండి రైతు వ్యతిరేక బిల్లుల విషయంలో బిజెపి మీద ఒత్తిడి పెంచాయి. బిల్లులు రద్దు కావాలన్న ఉద్యమంలో రైతులకనుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశాయి. డిసెంబర్ 8 పిలుపుతో 25 రాజకీయ పార్టీలు, 10 కేంద్ర కార్మిక సంఘాలు, 51 ట్రాన్స్‌పోర్టు యూనియన్లు, 32 విద్యా సంస్థలు, 5 వ్యవసాయ కార్మిక సంఘాలు బాహాటంగా బంద్‌కు మద్దతు పలికాయి. రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశాయి. ఈ బంద్ వివిధ ప్రాంతీయ పార్టీల మీద తీవ్ర ప్రభావం చూపింది. రాష్ట్రంలో వైఎస్‌ఆర్ పార్టీ డిసెంబర్ 8 బంద్ సందర్భంగా మధ్యాహ్నం వరకు ప్రభుత్వ కార్యాలయాలు, బస్సులు, విద్యా సంస్థలు బంద్ చేయమని చెప్పింది. తెలుగుదేశం కలెక్టర్లకు దరఖాస్తుల పేరుతో మద్దతు ధర కావాలనే నినాదాన్ని పుచ్చుకున్నది. బిజెపి ఈ బంద్‌కు వ్యతిరేకంగా నోరెత్తి మాట్లాడలేకపోయింది. వరదల్లో సహాయం, పాడైపోయిన రోడ్ల మరమ్మతులు వగైరా మాట్లాడిందే తప్ప బంద్‌ను వ్యతిరేకించలేకపోయింది. జనసేన బిజెపితో జతకట్టి ఉనికి కోసం పాకులాడుతోంది. ప్రాంతీయ పార్టీలు ఈ రైతాంగ ఆందోళన ముందు ఎంతో కొంత తలొగ్గక తప్పలేదు. పాల్గొన్నది తక్కువే అయినా కొన్నిచోట్ల తెలుగుదేశం వారు స్వయంగా పాల్గొన్నారు. వైఎస్‌ఆర్‌సిపి షరతులతో కూడిన మద్దతని రైతులకు సమాధానం చెప్పుకోవాల్సి వచ్చింది. ఈ ఉద్యమంలో ఇదొక ప్రత్యేకత. డిసెంబర్ 8 బంద్‌కు రాజకీయ పక్షాల అనుబంధాలతో నిమిత్తం లేకుండా వివిధ తరగతుల ప్రజానీకం మద్దతునిచ్చింది. అపూర్వమైన స్పందన రైతు వ్యతిరేక చట్టాల మీద వెల్లడైంది. రైతు సంఘాలు వివిధ శక్తుల్ని, సంస్థల్ని కూడగట్టడంలో మంచి పాత్ర నిర్వహించాయి. నికరంగా నిలబడి పోరాడుతున్న రైతాంగానికి వామపక్షాలతో పాటు వివిధ రాజకీయ పార్టీలు, సంస్థలు బాసటగా నిలవడం ఈ బంద్‌లో మరో కీలకాంశం. రైతాంగంలో వ్యక్తమైన సంకల్పం బంద్ జయప్రదానికి కీలకంగా నిలిచింది.

## శీతాకాలంలో పిల్లల కంటి చూపు మెరుగు పరచడానికి ఆహారాలు మరియు పండ్లు..

కాలానుగుణంగా దొరికే కాయగూరలు మరియు వంటల జాబితా విషయానికి వస్తే, శీతాకాలం ఉత్తమమైనది. కాలానుగుణంగా దొరికే శీతాకాలపు కాయగూరలు, పండ్లు మరియు ఇతర ఆహారాలు పుష్కలంగా ఉన్నాయి. అవి కళ్ళకు మంచివి మరియు మీ పిల్లల కంటి చూపు మెరుగు పడటానికి సహాయపడతాయి. ఈ సీతాకాలం ఆహారాలు పిల్లల కంటి చూపును బలోపేతం చేయడంలో సహాయపడటం మాత్రమే కాకుండా, పిల్లల కంటి చూపు బలహీనంగా ఉన్నట్లయితే ఈ ఆహారాలు పిల్లల కంటి చూపును కూడా మెరుగుపరుస్తాయి. ఈ ఆహారాలలో విటమిన్ ఏ అధికంగా ఉంటుంది. ఇది దృశ్య ప్రక్రియను పెంచడంలో మంచి పని తీరును కలిగి ఉంటుంది. మసక వెలుతురులో మంచి దృష్టికై ఈ ఆహారాలు ఎంతో అవసరం.

### కళ్ళ ఆరోగ్యానికి పుష్కలంగా ఏ విటమిన్ కలిగిన ఆహారం

కాబట్టి, ఈ శీతాకాలంలో మీ పిల్లల ఆరోగ్యకరమైన చూపును మెరుగుపరచడానికి ఏమితినాలో జాబితాను చూడడానికి ఈక్రింద పరిశీలించండి. మీ పిల్లల కంటి చూపును మెరుగు పరిచే శీతాకాలపు ఆహారాల గురించి తెలుసుకోండి.

### కంటి చూపుకి క్యారెట్లు ఎంతో మంచివి :

క్యారెట్లు కెరోటిన్ (ఒక రకమైన విటమిన్ ఏ) యొక్క అధిక వనరులలో ఒకటిగా ప్రసిద్ధి చెందాయి. క్యారెట్లో పుష్కలంగా కనబడుతున్నందువలన దీనికి కెరోటిన్ అని పేరు పెట్టారు. పిల్లలకు 100 గ్రాముల బరువు గల క్యారెట్ ను ఇచ్చినట్లయితే , మీ పిల్లల రోజు వారి విటమిన్–ఏ అవసరాలకు సుమారుగా సరిపోతుంది. విటమిన్ ఏ కళ్లను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది మరియు రేచీకటి గల పిల్లలలో ఆ లోపాన్ని నివారించడానికి కూడా సహాయపడుతుంది.

క్యారెట్ హల్వా వంటి సంప్రదాయ వంటకాలను ఇవ్వడం వలన మీ పిల్లల కంటి చూపును మెరుగు పరచడానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఈ వంటకాలతో పాటు గా సూప్లు, సలాడ్లు మరియు కూరగాయలు లోని క్యారెట్లు కంటి చూపు మెరుగు పడటానికి సులభమైన ఆహారాలు. ప్రత్యామ్నాయంగా క్యారెట్ కేకులు, మఫిన్, ఇడ్లీ, పాస్తా, శాండ్విచ్ వంటి రెసిపీలు మీ పిల్లల కంటి చూపు మెరుగు పరచడానికి ఉపయోగించవచ్చు.

### కంటి చూపును బలోపేతం చేయడానికి ఆకుపచ్చ ఆకుకూరలు :

మెంతికూర, ఆవకూర, పాలకూర మరియు వివిధ రకాలైన ఆకుకూరలు శీతాకాలంలో పుష్కలంగా కనిపిస్తాయి. పిల్లల కంటి చూపును బలోపేతం చేయడానికి ఇవి శీతాకాలపు ఆహారాలు. మీ పిల్లలు సాంప్రదాయ పద్ధతిలో ఈ ఆహారాలను ఇష్టపడకపోతే , ఈ ఆకుకూరలను మీ పిల్లల ఆహారంలో చేర్చడానికి ఇతర మార్గాలు ఉన్నాయి. పాలకూర సూప్ మరియు బాతువా రైత వంటి వాటిని ఇవ్వండి. అలాగే మేతి లేదా బాతువా వంటి ఆకుకూరలను సన్నగా తరిగి చపాతి పిండిలో కలిపి చపాతీల రూపంలో ఇవ్వండి. మరొక మార్గం ఏమిటంటే, మొదట వీటిని సూప్ లాగా తయారుచేయడం. లేదా పిల్లలు తినే కూరలలో గ్రేవీ రూపంలో కూడా తయారుచేసి ఇవ్వవచ్చు. ప్రతి రోజూ మీ పిల్లల ఆహారంలో 25 నుండి 50 గ్రాముల వరకు ఆకుకూరలను చేర్చడం వలన విటమిన్ ఏ అవసరం తీరుతుంది.సహాయకారిగా చదవండి : పిల్లలకు బచ్చలి కూర వల్ల కలిగే ప్రయోజనాలు.

### ఆప్రికాట్ లు కంటి చూపును మెరుగు పరుస్తాయి:

పిల్లల కంటి చూపు మెరుగు పరచడంలో సహాయపడే కెరోటిన్లు పుష్కలంగా ఉన్న మరొక ఆహారం ఆప్రికాట్. దీనిని ఇతర పండ్లు లేదా కాయగూరలతో కలిపి తీసుకోవచ్చు. ఆప్రికాట్ లతో జామ్ కూడా తయారుచేసి మీ పిల్లలకు ఇవ్వవచ్చు. పిల్లలకు టోస్ట్, పాన్ కేక్, చపాతీలతో కూడా ఈ జామ్ను ఉపయోగించవచ్చు. ఆప్రికాట్ రిలీష్ కూడా తయారు చేయవచ్చు. దీనిని కట్లెట్స్, రోల్స్ మరియు శాండ్విచ్ లలో సాధారణ కెచప్ కు బదులుగా ఉపయోగించవచ్చు. అంతే కాకుండా పిల్లలు తినడానికి ఆప్రికాట్ పండ్లను నేరుగా ఇవ్వవచ్చు. ఆప్రికాట్ లలో ముఖ్యంగా కెరోటిన్ సమృద్ధిగా ఉంటుంది. రెండు లేదా మూడు ఆప్రికాట్ ముక్కలు పిల్లలకు అవసరమైన 50 శాతం కంటే ఎక్కువ కెరోటిన్ అవసరాన్ని తీర్చగలవు. సహాయకారిగా చదవండి : పిల్లల ఆహారంలో ఎందుకు మరియు ఎటువంటి డ్రైఫ్రూట్స్ను ఇవ్వాలి ?

### బొప్పాయిలో కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది :

బొప్పాయి మరొక శీతాకాలపు పండు. ఇది బలహీనమైన కంటిచూపును మెరుగు పరచడానికి అద్భుతంగా పనిచేస్తుంది. ఇది కెరోటిన్ యొక్క మంచి మూలం. ఈ పండును ముఖ్యంగా బ్రేక్ ఫాస్ట్ లో తీసుకోవడానికి ఇష్టపడతారు. ఈ పండును అలాగే తినవచ్చు లేదా తేనె మరియు బాదం తో కలిపి కూడా తీసుకోవచ్చు. ఇవి ఎంతో రుచికరమైనవి మరియు డెసర్ట్ గా కూడా పనిచేస్తాయి. సహాయకారిగా చదవండి: పసిబిడ్డలకు బొప్పాయి తినడం వల్ల కలిగే ప్రయోజనాలు.

### చేపలలో విటమిన్ ఏ పుష్కలంగా ఉంటుంది :

చేపల కాలేయ నూనెలను సాధారణంగా విటమిన్–ఏ సప్లిమెంట్లు గా ఉపయోగిస్తారు. కంటిచూపు తక్కువగా ఉన్న వారిలో విటమిన్–ఏ లోపం కనిపిస్తుంది. పిల్లల కంటి చూపుకు కాడ్, హాలిబట్ మరియు షార్క్ వంటి చేపలు ఎంతో మంచివి. కాబట్టి, మీ కుటుంబంలో మాంసాహారం అలవాటు ఉన్నట్లయితే ఈ ఆహారం విటమిన్ ఏ యొక్క సరైన మూలం. మీ పిల్లలకు ఫ్రై చేసిన లేదా గ్రిల్ చేసిన చేపలను వారానికి రెండు లేదా మూడు సార్లు ఇవ్వండి.

# ఘనంగాఅంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం




కంచికచర్లడిసెంబర్10(ప్రజాపాలన)అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం 2020 డిసెంబర్ 10ని పురస్కరించుకొని స్థానిక కంచికచర్ల లోని దీక్ష కళా శాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సంద ర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అం తర్జాతీయ మానవ హక్కుల సంఘం ఐ. హెచ్. ఆర్. ఏ ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ చైర్మ న్ ఆత్కూరి బాలాజీ.. మాట్లాడుతూ ఈ సంవత్సరం డిసెంబర్ 10ని అంతర్జాతీయ మానవ హక్కుల దినో త్సవం కరోనా వైరస్ నేపథ్యంలో బాగా కోలుకోండి అనేనినాదంతో ఐక్యరాజ్య సమితి పిలుపు మేరకు ని ర్వహించడం జరిగింది. 1948 డిసెంబర్ 10ని ఐక్య రా జ్య సమితి మానవ హక్కుల దినంగా పరిగణించి ఉం ది మరియు 1993లో మానవ హక్కుల అభివృద్ధి ప రి రక్షణ కోసం ఒక హై కమిషన్ ని ఏర్పాటు చేసింది కానీ భారతదేశంలో 1993 అక్టోబర్ 12 నా శ్రీ పీవీ న రసింహారావు మానవ హక్కుల అని ఈ దేశంలో ప్రవే శపెట్టారు దీనికి 2006లో కొన్ని సవరణలు మార్పు లు చేర్పులు చేసి జాతీయ మానవ హక్కుల సంఘా న్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వె స్ట్ జోన్ ఏపీ చైర్మన్ శ్రీ ఉలవలపుడి నరేంద్ర మాట్లా డుతూ ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కోసం మొత్తం 30 ఆర్టికల్స్ ని ప్రవేశపెట్టిందని వీటి యొక్క సమగ్ర సారాంశం లో అందరూ సమానమే అని అం దరు స్వేచ్ఛా వాతావరణంలో బతకాలని నిర్బంధ కా ర్మికులుగా ఎవరు జీవనం సాగించ రాదని ప్రజల యొ క్క సంస్కృతి సంప్రదాయాలను తమకు నచ్చిన వి ధంగా వేయించుకోవచ్చు నని 14 సంవత్సరాల లోపు పిల్లలకి నిర్బంధ విద్యా విధానం ద్వారా చదువుకునే హక్కులు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి అ ధ్యక్షత వహించింది కృష్ణాజిల్లా చైర్మన్ శ్రీ ఎస్ కె రజి మ్ ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ యూత్ చైర్మన్ వెను కోల్ నవీన్ బాబు కృష్ణా జిల్లా ఐ హెచ్ ఆర్ మీడియా ఇంచార్జ్ సిహెచ్ మురళి కృష్ణ మరియు దీక్ష కాలేజీ వి ద్యార్థులు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పా ల్గొన్నారు.

# చిత్తూరులో సంగం డెయిరీ కొత్త ప్రాజెక్ట్ ప్లాంటు ఏర్పాటు : సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్

### జనవరి నుంచి పాల సేకరణ ధర పెంపు




ప్రజాపాలన పొన్నూరు : కాలానుగుణంగా, వ్యాపార అవకాశాల పెంపు కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిత్తూరు, నెల్లూరు మధ్య సంగం డెయిరీ ప్రోసెసింగ్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని పాలకవర్గం తీర్మానించిన్నట్లు సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తెలిపారు. గురువారం చేబ్రోలు మండలం వడ్లమూడి సంగం డెయిరీలలో సంగం పాలకవర్గం సమావేశం జరిగింది. పాలకవర్గ సమావేశంలో పలు అంశాలు చర్చించి తీర్మానాలు చేసారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో చైర్మన్ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ జనవరి నుంచి పాల సేకరణ ధర పెంచాలని పాలకవర్గం నిర్ణయించిన్నట్లు చెప్పారు. ప్రస్తుతం రూ. 62 ఉన్న లీటర్ పాల ధరను పది శాతం వెన్న వచ్చే పాల ధరను నూతన సంవత్సరం నుంచి రూ. 64 కు పెంచి రైతులకు ధర చెల్లించనున్నట్లు చెప్పారు. ఇక నుంచి ప్రతి నెల పాల ధరను సమీక్షించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. రైతుల కోసం ప్రకాశం జిల్లా అద్దంకిలో వంద ఎకరాలో సైలేజ్ తయారీకి రైతులతో అంగీకారం కుదుర్చుకున్నామని తెలిపారు. పాల సేకరణ పెరుగుతున్న దృష్ట్యా రాష్ట్రంలో పలు జిల్లాలో కొత్త చిల్లింగ్ సెంటర్ల ఏర్పాటుకు పాలకవర్గం ఆమోదించిందన్నారు. రొంపి చర్ల వద్ద కొండమూడు గ్రామంలో ఉన్న చిల్లింగ్ సెంటర్‌ను బ్యాంక్ ఆక్షన్లో కొన్నుగోలు చేసామన్నారు. అలాగే ప్రకాశం జిల్లా దర్శిలో మరో చిల్లింగ్ సెంటర్‌ను కొన్నుగోలు చేసిన్నట్లు వివరించారు. ఈ రెండు చిల్లింగ్ సెంటర్లను త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే చిత్తూరు జిల్లాలోని పుత్తూరులో కొత్త చిల్లింగ్ సెంటర్ ఏర్పాటుకు పాలకవర్గం ఆమోదించిందన్నారు. భవిష్యతు అవసరాలను దృష్టిలో ఉంచుకొని శాఖాహార విస్తరణ కోసం చిత్తూరు, నెల్లూరు జిల్లాల నడుమ సంగం డెయిరీ కొత్త ప్యాకింగ్ ప్లాంట్ ఏర్పాటు చేయటానికి సంకల్పించిన్నట్లు తెలిపారు. ఇందు కోసం అవసరమైయే స్థల సేకరణ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రదేశం గుర్తించేందుకు కమీటటి ఏర్పాటు చేసిన్నట్లు తెలిపారు. ప్రధాన రహదారి ఆనుకోని ఈ కొత్త ప్లాంటు ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు వివరించారు. ఈ ప్లాంట్ ద్వారా చెన్నై, కడపా, అనంతపూర్ తదితర ప్రాంతాలోకి సంగం డెయిరీని విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించుకుంటున్నట్లు పేర్కొన్నారు. సంగం డెయిరీలో మహిళా ఉ ద్యోగులు పెరుగుతునందున వారి సంరక్షణ, భద్రత కోసం ప్రత్యేక పాలసీని అమలులోకి తీసుకురానున్నట్లు చైర్మన్ నరేంద్రకుమార్ చెప్పారు. ఈ సమావేశంలో ఎండి పి గోపాళ్ల కృషన్ పాలకవర్గ సభ్యులు, వివిధ విభాగాల సీనియర్ మేనేజర్లు, పశుసంవర్ధక విభాగం, మార్కెంట్ అధికారులు పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాల పట్ల విద్యార్థినులు మహిళలు జాగ్రత్తగా ఉండాలి

### దిశా పోలీస్ స్టేషన్ ఎస్ఐ సంధ్యారాణి




నరసరావుపేట ప్రజాపాలన : సామాజిక మాధ్యమాల పట్ల విద్యార్థినులు మహిళలు జాగ్రత్త గా వుండాలని దిశా పోలీస్ స్టేషన్ ఎస్ఐ సంధ్యా రాణి తెలిపారు. గురువారం స్థానిక జేయెన్‌టియు కళాశాల సెమినార్ హాల్ లో జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడారు. మహిళల పట్ల సమాజంలో చిన్న చూపు ఇంకా తగ్గలేదు అని ఆత్మస్థైర్యం తో సమాజం లో ఎదురవుతున్న సమస్యలను ఎదుర్కోవచ్చు అన్నారు. ప్రతి మహిళా తనకు తానె రక్షణ కల్పించుకుంటే ఎటువంటి చట్టాలు అవసరం లేదని తెలి యచేసారు. మానసికంగా శారీరకం గా దృఢం గా ఎదగాలని, ప్రతి ఒక్క విద్యార్థిని మహిళలు దిశా అప్‌ను డౌన్లోడ్ చేసుకో వాలన్నారు. దీని వలన



అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. ఎవరైనా మహిళలని వేధించినా ఈవ్ టీజింగ్ చేసినా దిశా యాక్ట్ మనకు రక్షణ గా ఉంటుంది అన్నారు. దీనితో పాటు అభయ ఆప్ కూడా మహిళలకి ఎంతో ఉ పయోగపడుతుంది అన్నారు. దిశా పోలీస్ స్టేషన్ కౌన్సిలర్ మాట్లాడుతూ మానవ సంబంధాల గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి వి. సుబ్బారావు మాట్లాడుతూ సెల్ఫ్ రిలయెంట్‌గా ప్రతి ఒక్క మహిళా ఎదగాలని, యువత ఫిట్ గా ఉంటే ఎటువంటి సమస్యలనైనా ధైర్యం గా పోరాడవచ్చు అని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిని రేపటి క్రమశిక్షణ కలిగిన ఒక తల్లి గా ఎదగాలని అలా ఎదిగితే ఈ సమస్యలన్నిటికీ అదే పరిష్కారం అవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం ఉమెన్స్ కన్వీనర్ డా. డి రాజ్యలక్ష్మి ఆధ్వర్యం లో జరిగింది. ఈ కార్యక్రమం లో సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులు పాల్గొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ శోభన్ బాబు , డా. వై యస్ కిషోర్ బాబు , ప్రొఫెసర్ డి. రాజ్యలక్ష్మి, డా. జి మాధవి, శ్రీ ఫణి సుష్మ, రాధాకృష్ణ, రవీంద్ర, ఏ. ఈ శ్రీనివాసరావు, అసిస్టెంట్ రిజిస్టర్ కె. బాలాజీ గోవిందరావు పాల్గొన్నారు.

# అర్హతే ప్రామాణికంగా బియ్యం కార్డులను మంజూరు చేస్తున్నాం

- బియ్యం కార్డుల్లో పెరిగిన 2.10లక్షల మంది లబ్ధిదారులు
- 10లక్షల రేషన్‌కార్డులు తొలగించారనడం అవాస్తవం
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



గుడివాడ, డిసెంబర్ 10 (ప్రజాపాలన) : అర్హతే ప్రామాణికంగా బియ్యం కార్డులను మంజూరు చేస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) చెప్పారు. రాష్ట్రంలో 10లక్షల రేషన్‌కార్డులను తొలగించినట్టుగా ఎల్లో మీడియా, డబ్బా ఛానల్స్‌లో వార్తలొచ్చిన నేపథ్యంలో వీటిని ఎవరూ పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. నిత్యం జగన్మోహనరెడ్డి, ఆయన ప్రభుత్వంపై విషం చిమ్మడమే పనిగా పెట్టుకున్నారన్నారు. జగన్మోహనరెడ్డిని ప్రజల్లో చులకన చేసేందుకు అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారన్నారు. గతంతో పోలిస్తే 2లక్షల 10వేల 156మంది బియ్యం కార్డుల్లో కొత్తగా కుటుంబ సభ్యులు పెరిగారన్నారు. వైఎస్సార్ నవశకం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం 10నెలల కిందట బియ్యం కార్డుకు అర్హులను గుర్తించిందన్నారు. ప్రతి 50ఇళ్ళకు నియమించిన గ్రామ, వార్డు వాలంటీర్ల ద్వారా ఇంటింటి సర్వే జరిగిందన్నారు. ఈ సందర్భంగా 4కోట్ల 20లక్షల 83వేల 190మంది కుటుంబ సభ్యుల పేర్లు నమోదయ్యాయన్నారు. ప్రస్తుతం ఒక కోటి 44లక్షల 26వేల 595 బియ్యం కార్డుల్లో 4కోట్ల 22లక్షల 93వేల 346 మంది కుటుంబ సభ్యుల పేర్లు నమోదై ఉన్నాయన్నారు. 10నెలల కాలంలో రేషన్‌కార్డుల్లో 2లక్షల 10వేల 156మంది కుటుంబ సభ్యుల సంఖ్య పెరిగిందన్నారు. అర్హత ఉన్నవారు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకుంటే 10రోజుల్లో బియ్యం కార్డు ఇంటికే వస్తుందన్నారు. ప్రస్తుతం 48గంటల్లోనే కొత్త కార్డును మంజూరు చేస్తున్నామని తెలిపారు. అర్హులందరికీ బియ్యం కార్డులు ఇవ్వాల్సిందేనని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. దీంతో అనర్హుల కార్డులు మాత్రమే తొలగించే అవకాశం ఉంటుందన్నారు. 10లక్షల రేషన్ కార్డులను తొలగించినట్టుగా అవాస్తవాలను ఛానల్స్, పత్రికల్లో ప్రచారం చేస్తున్న వారుగాని, ఇంకెవరైనా అర్హులకు బియ్యం కార్డును రద్దు చేసినట్టుగా చెబితే వెంటనే విచారణ జరిపి తప్పును సరిచేసుకుని బియ్యం కార్డును అందజేస్తామన్నారు. వచ్చే జనవరి 1వ తేదీ నుండి డోర్ డెలివరీ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్‌కార్డుదారులందరికీ నిత్యావసర సరుకులను అందజేస్తామన్నారు. ఇందు కోసం 9,260 మొబైల్ వాహనాలను కొనుగోలు చేశామన్నారు. వీటికి డ్రైవర్ల నియామక ప్రక్రియ జరుగుతోందన్నారు. గతంలో రేషన్‌కార్డులు ఉ ండేవని, వినియోగదారులు రేషన్ తీసుకోకపోయినా తీసుకున్నట్టుగా రికార్డుల్లో చూపేవారన్నారు. వీటి స్థానంలో బియ్యం కార్డులను తీసుకువచ్చామని, వీటికి యూనిక్ కోడ్ ఉంటుందన్నారు. డోర్ డెలివరీ వాహనం నుండి బియ్యం కార్డుదారుడు స్వైపింగ్ చేసి నిత్యావసర సరుకులను తీసుకున్న వెంటనే ఆ సమాచారం పౌరసరఫరాల శాఖకు చేరుతుందన్నారు. ఇక్కడ రేషన్ పక్కదారి పట్టే ప్రసక్తే ఉండదన్నారు. అలాగే 35ఏళ్ళు నిండిన గ్రామ, వార్డు వాలంటీర్లను కూడా తొలగిస్తున్నట్టుగా ప్రచారం చేశారన్నారు. నిబంధనల ప్రకారం 35ఏళ్ళ లోపు వయస్సు కల్గిన వారు వాలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకుని ఎంపిక కావచ్చని, అలా ఎంపికైన వారిని తొలగించే ప్రసక్తే లేదని మంత్రి కొడాలి నాని స్పష్టం చేశారు.

# చంద్రబాబు వల్లే కమ్మ సామాజిక వర్గం

- భ్రష్టు పట్టిపోతోందంటూ సంచలన వ్యాఖ్యలు
- సీఎం జగన్మోహనరెడ్డిలా తనకూ కుల, మతాల్లేవు
- తొలిసారి దళిత మహిళకు చైర్‌పర్సన్‌గా అవకాశం
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని

గుడివాడ, డిసెంబర్ 10 (ప్రజాపాలన) : చంద్రబాబు వల్లే కమ్మ సామాజిక వర్గం భ్రష్టు పట్టిపోతుందంటూ రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం రాత్రి గుడివాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవ సభలో ఆయన మాట్లాడారు. కమ్మ సామాజిక వర్గం కోసం చంద్రబాబుతో పాటు రామోజీరావు, బీఆర్ నాయుడు, ఏబీఎన్ రాధాకృష్ణలు పరితపిస్తున్నట్టుగా కన్పిస్తుంటారని, కులాన్ని అడ్డం పెట్టుకుని బ్రోకర్ పనులు చేసుకునే వీరి మాటలను ఎవరూ నమ్మవద్దని చెప్పుకొచ్చారు. మరోవైపు సీఎం జగన్మోహనరెడ్డికి కుల, మతాలు లేవని అన్నారు. జగన్మోహనరెడ్డి బాటలోనే తాను కూడా పయనిస్తున్నట్టు చెప్పారు. ఇదిలా ఉండగా గుడివాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ 1971వ సంవత్సరంలో ఏర్పడింది. ఇప్పటి వరకు ఏడుసార్లు మార్కెట్ కమిటీకి ఎన్నికయ్యాయి. ఈ కమిటీలకు ఎన్నికైన ఏడుగురు చైర్మన్లూ పురుషులే కావడం, వీరంతా ఒకే సామాజిక వర్గానికి చెందినవారవడం విశేషం. దీన్ని పూర్తిగా వ్యతిరేకించిన మంత్రి కొడాలి నాని ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన చట్టాన్ని పూర్తిగా వినియోగించుకున్నారు. జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు నామినేటెడ్ పదవుల్లో 50శాతం, అందులో మహిళలకు 50శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ చట్టరూపంలో తీసుకువచ్చారు. దీనిలో భాగంగా గుడివాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పదవి మహిళకు, అందులో ఎస్సీ వర్గానికి రిజర్వ్ అయింది. దీన్ని అవకాశంగా మల్చుకోవడంలో మంత్రి కొడాలి నాని విజయం సాధించారు. చంద్రబాబు ఒక కులానికి మాత్రమే నాయకుడిగా వ్యవహరిస్తున్నాడంటూ అనేకసార్లు విమర్శిస్తూ వచ్చిన మంత్రి కొడాలి నాని కూడా అదే సామాజిక వర్గానికి చెందినప్పటికీ అవన్నీ విమర్శలుగానే మిగిలాయి. గుడివాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విషయానికొస్తే 1971 నుండి ఇప్పటి వరకు కమ్మ సామాజిక వర్గానికి చెందినవారే చైర్మన్లుగా ఎన్నికవుతూ వచ్చారు. 8వ సారి తన సామాజిక వర్గాన్ని పక్కన పెట్టి దళిత మహిళకు చైర్మన్ అయ్యే అవకాశాన్ని కల్పించారు. ఒకవైపు సీఎం జగన్మోహనరెడ్డిని దళిత ద్రోహిగా చంద్రబాబు చేస్తున్న వ్యాఖ్యలను మంత్రి కొడాలి నాని గుడివాడ నుండి తిప్పికొట్టగలిగారు. తన సామాజిక వర్గానికి దశాబ్దాలుగా వస్తున్న ఆనవాయితీకి మంత్రి కొడాలి నాని చెక్ పెట్టారు. అక్కడితో ఆగకుండా తానే దగ్గరుండి ప్రమాణస్వీకారోత్సవాన్ని నిర్వహించి గుడివాడ వ్యవసాయ మార్కెట్ కమిటీకి తొలిసారిగా మహిళను, అందులో ఎస్సీ వర్గానికి కేటాయించిన సీఎం జగన్మోహనరెడ్డికి గుడివాడ నియోజకవర్గ ప్రజల తరపున మంత్రి కొడాలి నాని కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ చూపిన మార్గంలో సీఎం జగన్మోహనరెడ్డి పయనిస్తున్నారన్న విషయాన్ని మంత్రి కొడాలి నాని రుజువు చేసి చూపగలిగారు. మంత్రి కొడాలి నాని కూడా సీఎం జగన్మోహనరెడ్డి మాదిరిగా తనకు కూడా కుల, మతాల్లేవని మార్కెట్ కమిటీ నియామకంతో నిరూపించుకున్నారు.

# పిల్లలకు, మహిళలకు దిశా చట్టం రక్ష

- నేరాలు కట్టడికి, తక్షణ పరిష్కారానికి చట్టం దోహదం
- పిల్లల అక్రమ రవాణా ఉన్న నేపాల్ లో దీన్ని అమలు చేయండి
- ఇండో నేపాల్ సంభాషణా చర్చలో ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు.
- మానవ హక్కుల దినం సందర్భంగా ఆన్లైన్ లో ప్రముఖుల చర్చలో ఎంపీ




గుంటూరు. ప్రజాపాలన : పిల్లల, మహిళలపై జరుగుతున్న నేరాలను కట్టడి చేయడానికి, వారికి రక్షగా నిలిచేందుకు దిశా చట్టం ఉ పకరిస్తుందని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. చట్టాన్ని పరిశీలించి... మహిళల అక్రమ రవాణా అధికంగా ఉండే నేపాల్ దేశంలో ఈ చట్టాన్ని అమలు చేయాలని ఇండో – నేపాల్ చర్చలో ఆయా దేశాల ప్రముఖులకు ఎంపీ సూచించారు. గురువారం మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆన్లైన్ లో పిల్లల అక్రమ రవాణా అంశంపై బెటీ బచపన్ ఆందోళన వారి ఆధ్వర్యంలో.. జరిగిన ఇండో నేపాల్ సంభాషణా కార్యక్రమంలో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. సమాజంలో పిల్లల , మహిళల అక్రమ రవాణా అనేది గడ్డు సమస్య అని, దీనిని పటిష్ట కార్యాచరణ, చర్యలతో నివారించాల్సి ఉందని ఎంపీ పేర్కొన్నారు. మన దేశంలో ఈ విషయంలో నోబెల్ గ్రహీత కైలాష్ సత్యార్థి, వారి సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు. నేపాల్ దేశం నుండి మన సరిహద్దులకు అధికంగా పిల్లల అక్రమ రవాణా జరుగుతున్నట్లు వివరించారు. నేపాల్లో అధిక పేదరికం, 2015లోని భూకంపం వల్ల విచ్చిన్నమైన ఆర్థిక వ్యవస్థ, తక్కువ మానవవరుల అభివృద్ధి వల్ల ఆ దేశం నుండి పిల్లల రవాణా జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంలో నేపాల్ ఇండియాల మధ్య సమన్వయం ఎంతో అవసరం అని, ఇది అక్రమ రవాణాను చేదించటానికి, బాధితులకు పునరావాసం కల్పించ దానికి మరింత వీలు కల్పిస్తుందని వెల్లడించారు. సమాజ సేవలో భాగంగా ఉండే ఎన్జీఓలు, కొన్ని స్వచ్ఛంద సంస్థలతో మరింత భాగస్వామ్యం కలిగి ఉండాలని సూచించారు. చట్టాలను మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలని, మరిన్ని కఠిన చర్యలు ఉండాలని ఎంపీ వెల్లడించారు.

# డిసెంబర్ 9న ఆస్తిపన్నుపై జీఓ ప్రకటించిన ప్రభుత్వం

విశాఖపట్నం 10 డిసెంబర్ 2020 (ప్రజాపాలన) : ఆస్తిపన్నుపై జీఓ డిసెంబర్ 9న ప్రభుత్వం ప్రకటించింది. ఇది బహిరంగంగా భయాందోళనలను సృష్టించింది. షెడ్యూల్ ప్రకారం కార్యాచరణ ప్రణాళిక డిసెంబర్ 10 నుండి ప్రారంభమవుతుంది మరియు ఫిబ్రవరి 28 లోపు తుది నోటిఫికేషన్ ఇవ్వబడుతుంది. ఈ వార్తపై ప్రజలు భయాందోళనలకు గురయ్యారు మరియు ఈ సమస్యను ఏపి ప్రభుత్వంతో చర్చించడానికి విసిసిఐని సంప్రదించారు. కొత్త జీఓ ప్రకారం ఆస్తిపన్ను భూములు లేదా భవనాల మూలధన విలువపై కొంత శాతం లేదా 0.10% కంటే తక్కువ కాదు మరియు నివాస భవనాల విషయంలో మూలధన విలువలో 0.50% మించకూడదు మరియు వసూలు చేయాలి. నాన్–రెసిడెన్షియల్ భవనాల విషయంలో 0.20% మరియు మూలధన విలువలో 2.00% మించకూడదు, ఇవి 2021–2022 ఆర్థిక సంవత్సరం నుండి అమలు చేయబడతాయి. ఈ జీఓ ప్రకారం 1000 %ంట్% ఫ్లాట్‌కు రూ .5000 / – నుండి రూ .25000 / – మధ్య పన్ను విధించవచ్చు మరియు వాణిజ్య ఆస్తిపై రూ .12000 / – నుండి రూ. 120000 / –. శాతంలో వైవిధ్యం భయానకంగా ఉంది మరియు వైజాగైట్లు తాము అధిక స్లాబ్ కిందకు వస్తాయని మరియు పెరుగుదల 10 సార్లు ఉ ంటుందని భావిస్తారు. వీసీసీఐ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నవారు ఆ విషయాల్ని వ్యక్తం చేశారు 1. కోవిడ్ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా అద్దె విలువలు నివాస భవనాలకు 20% మరియు వాణిజ్య భవనాలకు 50% తగ్గాయి. వాస్తవానికి చాలా వాణిజ్య సంస్థలు మూసివేయబడ్డాయి మరియు ఈ ఆస్తులపై ఆదాయం లేదు. భవన యజమానులు తెలంగాణ ప్రభుత్వానికి అనుగుణంగా ప్రభుత్వం నుండి ఉపశమనం ఆశించారు. ఏప్రిల్ 2021 నుండి పన్నుల పెరుగుదల ఈ క్లిష్ట సమయాల్లో భారీ భారం అవుతుంది. 2. స్థానిక సంస్థలు లేకుండా ప్రభుత్వం భూమి వాస్తవాలను తెలుసుకోలేని స్థితిలో ఉ ండకపోవచ్చు. 3. ప్రభుత్వ అధికారులు ప్రజల బాధలను అంచనా వేయలేరు మరియు ఆదాయాన్ని పెంచడానికి ఏకపక్షంగా అధిక రేటును నిర్ణయించలేరు. 4. ఈ కష్ట సమయాల్లో ప్రజలు పన్నుల పెంపు తీసుకునే స్థితిలో లేరు. చాలా మంది వ్యక్తులు ఆరోగ్య సమస్యలు, ఉద్యోగాలు కోల్పోవడం, జీతం కోతలు, వైద్య ఖర్చులు, ఆర్థిక సంక్షోభంతో బాధపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ పౌరుల తరపున విసిసిఐ గౌరవనీయులను అభ్యర్థిస్తుంది. 2022 ఏప్రిల్ నుండి పన్ను గరిష్టంగా 10% పెరిగిన తరువాత, ప్రజల దృష్టిని పరిగణనలోకి తీసుకొని, ఆస్తిపన్ను పెంచే నిర్ణయానికి ఒక సంవత్సరం మరియు అక్కడ తేడా ఉంటుంది.

# అనారోగ్య పరిస్థితులను పరిశీలించిన నీలం సాహ్నీ



ఏలూరు (ప్రజాపాలన) : పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో ఆకస్మిక అనారోగ్య పరిస్థితులను పరిశీలించుటకు గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి నీలం సాహ్నీ ఏలూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించి బాధితులను పరామర్శించారు. త్రాగడానికి ఏ నీటిని వినియోగిస్తున్నారు అని చికిత్సపొందుతున్నవారిని అడగగా కుళాయినీటిని వినియోగిస్తున్నట్లు బదులిచ్చారు. ఇప్పుడు ఎలా వుంది, వైద్యం బాగా జరుగుతుందా అని అడిగి తెలుసుకున్నారు. వైద్య సహాయం ఏ విధంగా అందిస్తున్నారు, వ్యాదితీవ్రత, ఇప్పటి వరకు సేకరించి నివేదికలు తదితర వివరాలను డిసిహెచ్‌ఎస్‌ను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో ఏ ప్రాంతంలో ఈ వ్యాధి ఎక్కువగా వుంది, ఇప్పటి వరకు ఎంతమంది అడ్మిట్ అయ్యారు, ఎంతమంది డిచ్ఛార్జ్ అయ్యారు, నిన్నటికి ఈ రోజుకు కేసులు నమోదు సంఖ్యలో వత్యాసం తదితర వివరాలను జిల్లా కలెక్టర్ రేవు ముత్యాలరాజు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి నీలం సాహ్నీకి వివరించారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా అధికారులతో, డాక్టర్లతో సమావేశమై ప్రస్తుత పరిస్థితికి దారితీసిన పరిస్థితులు, చేపట్టిన చర్యలు, ఇప్పటివరకు అందిన నివేదికలపై క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనీల్ కుమార్ సింఘాల్, జిల్లా కలెక్టర్ రేవు ముత్యాలరాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఇన్‌ఛార్జి డిసిహెచ్ఎస్ డా. ఎ. వి. ఆర్. మోహన్, డిఎమ్అండ్‌హెచ్ఓ డా. ఎ. కె. సునంద, పలువురు వైద్య నిపుణులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సాయినాధునికి విశేష అభిషేకాలు



పెదగంట్యాడ (ప్రజాపాలన) : కార్తీక శుద్ధ ఏకాదశి పురస్కరించుకొని సమతా నగర్ షిరిడి సాయి శాంతిధామ్ ఆలయంలో గురువారం బాబా గారికి ప్రత్యేక పూజలు. అభిషేకాలు. కాకడ ఆరతులు. కోటి దీపోత్సవ కార్యక్రమంలు నిర్వహించామని ఆలయ కమిటీ చైర్మన్ కర్నేడ్డి శ్రీనివాసరావులి తెలిపారు.. ఈ సందర్భంగా కర్నేడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్తీక శుద్ధ ఏకాదశి సందర్భంగా బాబా గారికి వేకువజాము నుండి అభిషేకాలు..కాకడ ఆరతి ఇచ్చామని అలాగే బాబా దర్శనం కోసం వచ్చిన భక్తుల కోసం 2000 వేల లీటర్ ల పాలు అందుబాటులో ఉంచి ఆలయానికి వచ్చిన భక్తుల చేతుల మీదగా బాబా గారికి స్వయంగా పాలాభిషేకం చేయించామని చెప్పారు. అలాగే ఏకాదశ రుద్రాభిషేకం చేశామని అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించామన్నారు. శివ సాయి సహస్ర నామార్చనతో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేసారన్నారు. ఇందులో భాగంగా నిర్వహించిన కోటి దీపోత్సవ కార్యక్రమం ప్రేత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. కోవిడ్ –19 దృష్టిలో ఉంచుకొని భక్తులు సామాజిక దూరం పాటించేలా ఏర్పాటు చేశామని. షిరిడి సాయి శాంతిధామం ఆలయ కమిటీ చైర్మన్ కర్నేడ్డి శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు. సాయినాథ్ మహరాజ్ సేవకులు పాల్గొన్నారు.

## 'జీవిఎంసీ 73వ వార్డులో అర్ధరాత్రి ఆక్రమణలను, అక్రమ భారీ కట్టడాలను నిలువరించండి ప్రభుత్వ భూమిని కాపాడండి!.



విశాఖపట్నం (ప్రజాపాలన) : గ్రేటర్ విశాఖపట్నం నగరపాలక సంస్థ (జీవిఎంసీ)73వ వార్డు పరిదిలోని సర్వే నంబర్ 56 పైడిమాంబ కాలనీ వద్ద గల కొండ ప్రాంతం ప్రభుత్వ స్థలం గత కొన్ని సంవత్సరాలుగా ఆక్రమనలకు గురౌతున్న పట్టించుకునే నాదుడు కరువయ్యారని కాలనీ వాసులు తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు,గతంలో గాజువాక మండల తహశిల్థారుకు పిర్యాదు చేయగా తక్షణమే వచ్చి ఆక్రమనలను అడ్డుకుని,అక్రమ కట్టడాలను స్వీయ పర్యవేటక్షణలో కూల్చివేయడం జరిగింది,కలగమనంలో కొన్నాళ్ళు నిరీక్షించిన ఆక్రమనదారులు మరల వీరవిజృంభనలతో అక్రమ కట్టడాలకు తెరతీసి రాత్రికిరాత్రులు మరల భారీ కట్టడాల నిర్మాణాలకు పునుకోవ్వడంతో కాలనీ వాసులకు ఆందోళన పునరావృతమైందని చెప్పవచ్చు,ఈ భారీఅక్రమ కట్టడాల నిర్మాణాలపై లక్షలాది రూపాయిలను దండుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు,రెవెన్యూ సిబ్బంది హస్తం ఉందని స్థానికులు పలు అనుమానలను వ్యక్తపరుస్తుండటం గర్హనీయం,ఇదే విషయమై చీకటి కమల్ అనే స్థానిక వ్యక్తి ఇటు మండల తహశిల్థారుకి అటు జిల్లా కలెక్టరు,జాయింట్ కలెక్టరులకు పిర్యాదు చేయడం అభినందనీయమైన అంశమని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 'బాలింతలు,గర్బవతులు పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలి:గుండపు నాగేశ్వర రావు!.



విశాఖవట్నం (ప్రజాపాలన) : గర్భవతులు అందరూ శిశువు ఆరోగ్యంగా పుట్టాలంటే, మంచి పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలి పండ్లు, ఆకుకూరలు, పప్పులు, మాంసాహారం, చేపలు, డ్రై ఫ్రూట్స్ వంటివి మాత్రమే తినాలి, బయట ఉన్న ఫాస్ట్ ఫుడ్ లాంటివి తినకూడదు అలాంటివి తినడం వల్ల శిశువుకే కాదు, తల్లికి కూడా ప్రమాదం, అలాగే తల్లి ప్రతి ఈ విషయంలో సంతోషంగా ఉండాలి గర్భం ధరించిన స్త్రీలు ఇంట్లో అందరితో కలిపే రెగ్యులర్ తినే తిండ్లు కాకుండా మీరు ప్రత్యేకంగా మంచి ఆహారాలు తయారు చేసుకొని తినాలి, తల్లిదండ్రులు గమనించవలసిన ప్రత్యేక విషయం ఏమిటంటే"మగ పిల్లవాడే ముద్దు-ఆడపిల్ల వద్దు"అనే విషయాన్ని ముందు మీ మైండ్ లో తీసేయాలి ఆడపిల్ల కూడా మగవారితో సమానంగా ప్రతి విషయంలోను ముందుకు నడుస్తుంది,అత్తమామల దగ్గర నుండి గాని భర్త దగ్గర నుండి ఎమైన ఇబ్బందులు ఉంటే ప్రతి సచివాలయంలో ఉమెన్ పోలీస్ ప్రొడక్ట్ ఒక సెక్రటరీ ఉంటారు మీ పేరు తెలియకుండా ఆ సమస్యను గవర్నమెంట్ పరిష్కరిస్తుంది ఈ రోజుల్లో ప్రతి ఒక్కరి దగ్గర ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్స్ లో గూగుల్ యాప్ ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు క్రమం తప్పకుండ పాటించాలి, అలాగే ప్రతి నెల మీకు సంబంధించిన ఆశావర్కర్లును సంప్రదించి మీ సమస్యలను తెలియపరచండి, లేదా దగ్గర్లో ఉన్న హాస్పిటల్స్ సంప్రదించవలసినదిగా మీ అందరిని ప్రత్యేకంగా అభ్యర్థిస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రత్నకుమారి, ఆయాలు కళ్యాణి, పుణ్యవతి,ఆశా వర్కర్లు పానని, నాగమణి, అంగన్వాడీ టీచర్లు లక్ష్మీ, వరలక్ష్మీ, సచివాలయ సిబ్బంది హనోక్, రాజబాబు, శిశు సంక్షేమ, పోలీస్ ఉమెన్ ప్రొటక్ట్ కార్యదర్శి షేక్ అప్పణ్ణబీ స్త్రీలు, బాలింతలు, మహిళలు, వైయస్ఆర్సీపి మహిళ ప్రతినిదులు అదిక సంఖ్యలో పాల్గోన్నారు.

## '76వ వార్డు ప్రజలను పందుల బారి నుంచి కాపాడండీ:మంత్రి శంకర్ నారయణ!.



విశాఖపట్నం (ప్రజాపాలన) : జీవిఎంసీ 76వ వార్డు పరిదిలోని బర్మా కాలనీ వాసులు పందుల తాకిడికి తల్లడిలు తున్నారని పందుల బారినుంచి మా వార్డు ప్రజలను కాపాడాలని జీవిఎంసీ గాజువాక జోన్ కమిషనర్ డి శ్రీధర్‌ను వైయస్ఆర్సీపి వార్డు కార్పోరేటర్ అభ్యర్థి మంత్రి శంకర్ నారయణ వినతిపత్రాన్ని అందజేశారు, ఈ పందుల తాకిడి వల్ల వార్డులోగల ప్రజలు ఎప్పుడు ఏమౌతుందోనన్న ఆందోళనతో ప్రతీక్షణం మానసికవేదనతో తల్లడిలుతున్నారని బాదతప్త హృధయంతో ఆవేధనతో తెలియజేశారు,నిన్న సాయంత్రం 55 సంవత్సరాల తాడి పైడమ్మ అనే వృద్దురాలుపై పందులు దాడి చేయడంతో తలకు బలమైన గాయమయ్యిందీ, ఈమెతో పాటు మరో ఇద్దరు చిన్నారులు బాలశ్రీ, ఆఫ్రీన్ నాజ్ లపై కూడ పందులు దాడులు చేశాయి, స్థానిక ప్రజలు ఏమైన కిరణా సరుకులు తీసుకువస్తున్న సమయంలో అకస్మత్తుగా దాడులు చేసి తీవ్ర భయందోళనలకు గురి చేస్తున్నాయి, కావున తక్షణమే స్పందించి పందుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలనీ, అలాగే పందుల దాడిలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేవిదంగా చర్యలను తీసుకోవాలని శంకర్ నారయణ అభ్యర్థించారు, ఈ విషయంపై తక్షణమే స్పందించిన జోనల్ కమిషనర్ డి శ్రీధర్ ఈ సమస్య పరిష్కారానికి ప్రత్యేకంగా ఒక టీంను నియమిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో సంపంగి అప్పలరాజు, శ్రీమతి.ఎన్ సుజాత, శ్రీమతి.రోజారాణీ, శ్రీమతి.లక్ష్మీ, పల్లం గోపి,ఎండా కృష్ణ, వైయస్ఆర్సీపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## 'శ్రీశ్రీశ్రీ షిర్డీ సాయినాధునికి వైభవోపేతంగా పంచామృతాభిషేకంలు

### అధ్యక్షులు కొయ్య వెంకటరమణా రెడ్డి!.



విశాఖవట్నం (ప్రజాపాలన) : అగనంపూడి గ్రామంలో కొలువైన స్వయంభు శ్రీశ్రీశ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో కార్తీక మాసంలో చివరి గురువారం పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీబాబా వారికి పంచామృత అభిషేకం ఉదయం, మధ్యహ్నాం, సంధ్య హారతులు జరిగినవి. గురువారం పట్టు వస్త్రాలను మురళీనగర్ వాస్తవ్యులు రాధాకృష్ణ, శ్రీమతి.శైలశ్రీ దంపతులు శ్రీబాబా వారికి సమర్పించారు,స్వామి వారికి పూల దండలను తీసుకుచ్చిన భక్తులందరికి ప్రసాదం వితరణ చేశారు,.

26వ రోజు మహిళా సోదరీమణులు అందరూ విష్ణుసహస్రనామం పఠించారు, అలాగే తేదీ 29డిసెంబర్ 2020న "దత్త జయంతి"శుభసందర్భంను పురష్కరించుకుని చేయవలసిన ఏర్పాట్లు, పూజలు గూర్చి కమిటీ అధ్యక్షుడు కొయ్య రమణా రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. శ్రీశ్రీశ్రీ షిర్డీసాయి కమిటీ వారు విపత్తులు సంభవించినప్పుడు వాటి నివారణకు ముఖ్యంగా ఇటీవల పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో వెలుగు చూసిన వింత వ్యాధులు నివారణకు పూర్తిగా కరోన నివారణకు తేదీ 29డిసెంబర్ 2020న దత్తహోమం చేయుటకు కమిటీ సభ్యులందరు నిర్ణయించడం జరిగింది. ఈ"దత్త జయంతి" కార్యక్రమంలో భక్తులు భారీగా హాజరయి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలను చేశారు,ఈ "దత్త హోమం"ఇతర పూజాది కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు కన్వపురి వెంకట నరసింహం సహాయకుడు పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ఈ యొక్క కార్తీక మాసం చివరి గురువారం ప్రత్యేక పూజలో కొయ్య వెంకట రమణా రెడ్డి ధర్మాల వ్యాస శర్మ, పి రామారావు, కేవి నరసింహం, జి శంభుడు, పి గోవిందరావు, పి పవన్ కుమార్, పీఎల్ఎన్ రాజు, ఈగల తాతారావు,డిఎస్ఎస్పీ నవీన్, జి లీలావతి, కే లలిత, శైలశ్రీ, సహారా పద్మజ, వి సాయి లీల, మహిళలు, గృహిణులు, భక్తుల అదిక సంఖ్యలో పాల్గోన్నారు.

## 'స్వచ్ఛ సర్వేక్షణ'నిబంధనలు ప్రజలు ఆచరించిన నాడే 2021కి విశాఖ నగరానికి ఉత్తమ ర్యాంకు

### జీవీఎంసీ గాజువాక జోనల్ కమిషనర్ డి శ్రీధర్!.




విశాఖపట్నం (ప్రజాపాలన) : గాజువాక జోనల్ కమిషనర్ డి శ్రీధర్ అగనంపూడి పునరావాస కాలనీ దొంకాడ గ్రామంలో"స్వచ్ఛ సర్వేక్షణ'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు బహిరంగ మల,మూత్ర విసర్జనలు చేయరాదని దీనిపై మన విశాఖ జిల్లాకి ర్యాంకు రావడం జరిగినది. అలాగే తడి..పొడి చెత్తను విభజన చేసి పారిశుధ్య కార్మికులకు అందజేయాలి, దోమల నివారణకు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. స్థానిక పార్కు స్థలాలలో, గృహ నిర్మాణాలు చేపట్టని నివాస స్థలాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవసరమైన వారికి జీవీఎంసీ ద్వారా ఉచితంగా మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందని'స్వచ్ఛ సర్వేక్షణ'లో ఉత్తమ ఫలితాలు సాధించిన అయితే ప్రభుత్వం ద్వారా ఐదు వందల కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు రావడం జరుగుతుందని తద్వారా మన విశాఖ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని తెలియజేశారు,"స్వచ్ఛ భారత్"అవార్డు గ్రహీత, అగనంపూడి అభివృద్ధి కమిటీ(ఏడిసి)చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ పశువుల ఆసుపత్రి,దానబోయిన పాలెం బ్రిడ్జి పరిసర ప్రాంతాలలో మంచినీరు, రోడ్లు, కాలువలు, రైతు బజారు ఏర్పాటు చేయాలని ఇంటి పన్నులు పాత పద్ధతిలో కొనసాగించాలని కోరారు, అనంతరం ర్యాలీ నిర్వహించి ప్రజల సమస్యలను స్వీకరించి తగు చర్యలు తీసుకుంటానని తెలియజేసి సచివాలయం కార్యదర్శులకు, వాలంటీర్లకు తగు సూచనలు ఇచ్చారు, ఈ కార్యక్రమంలో సీనియర్ సూపర్వైజర్ బి పైడిరాజు, జీవీఎంసీ 56వ వార్డు శానిటరీ ఇనస్పెక్టర్ ఈశ్వరరావు, స్వచ్ఛ్ భారత్ వివిధ శాఖల కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జెసిబిని ప్రారంభించిన "ఎమ్మెల్యే ఫాల్గుణ"



విశాఖపట్నం (ప్రజాపాలన) : స్థానిక అరుకు ఎమ్మెల్యే చెట్టి.ఫాల్గుణ వీరాభిమాని పాంగి.బలరాం ఆహ్వానం మేరకు, ఎమ్మెల్యే పాల్గొని, అరకులోయ మండల కేంద్రంలో గల వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద నూతన జెసిబి యంత్రాన్ని, ఆలయ పంతులు వారి ద్వారా ప్రత్యేక పూజలతో తన చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, భార్య బిడ్డలతో వ్యాపార అభివృద్ధిలో భవిష్యత్తులో ఎదగాలని, ఎవరికైనా అవసరార్థం క్రింది ఫోన్ నెంబర్ 9492127292 కు సంప్రదించి సహకరించగలరని తెలిపారు.

## మహిళ హక్కులే-మానవ హక్కులు "కృష్ణకుమారి"




విశాఖపట్నం (ప్రజాపాలన) : విశాఖ ఏజెన్సీ అరకులోయ పట్టణంలో గల గిరిజన భవనంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ వేడుకలు జిల్లా మహిళ అధ్యక్షురాలు కమిడి.కృష్ణ కుమారి ఆధ్వర్యంలో కేక్ కత్తిరించి, ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆమె మాట్లాడుతూ, 1948,72 సంవత్సరాల క్రితం ప్రారంభించబడిందని, అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం డిసెంబర్ 10న, ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏటా నిర్వహిస్తారు. ఐదేళ్లకొకసారి అమెరికా సంయుక్త రాష్ట్రాలు మానవ హక్కులకు సంబంధించిన వారికి ఇచ్చే పురస్కారం అలాగే అత్యున్నత నోబెల్ బహుమతి అందుకున్న వారికి ఈ రోజున అన్ని దేశాల్లో సత్కరిస్తారు. మానవ హక్కుల "లోగో"2011 సెప్టెంబర్ 23న, అమెరికా న్యూయార్క్ నగరంలో ఆవిష్కరించారు. 1998లో మల్దావా "ఫిఫ్టీ ఇయర్స్ ఆఫ్ ది యూనివర్సల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్" అంటూ ఒక పోస్టల్ స్టాంపును కూడ విడుదల చేసిందని, తైవాన్ లో "షియా మింగ్-టెహ్" 1979లో హ్యూమన్ రైట్స్ ప్రదర్శనలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చట్టు.మోహన్, జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు కోడా.సింహాద్రి, జాన్ తదితరులు పాల్గొన్నారు.

## జీవ క్రాంతి పథకం ప్రారంభించిన సీఎం




విశాఖపట్నం (ప్రజాపాలన) : వైయస్సార్ చేయూత జగనన్న జీవ క్రాంతి పథకంలో భాగంగా గొర్రెలు-మేకలు యూనిట్ల పంపిణీ కార్యక్రమం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఆ కార్యక్రమం జిల్లాలో పలాస మండలం కైజాల గ్రామ సచివాలయం వద్ద ఆంధ్ర ప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం ముఖ్యఅతిథిగా పాల్గొని యూనిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారుముందుగా స్పీకర్ తమ్మినేని పచ్చని మొక్క నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

జగన్ అన్న జీవ క్రాంతి పథకంలి ద్వారా నిరుపేద మహిళలకు ఉపాధి కలుగుతుందని సుమారు 1868 కోట్ల తో 2 .49 లక్షల గొర్రెలు లేక మేకల యూనిట్లు పంపిణీ చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశారు ఒక్కో యూనిట్ కి 14 గొర్రె పిల్లలు లేదా మేక పిల్లలు మరియు మేకపోతు లేదా గొర్రెపోతు ఒక యూనిట్ క్రింద మూడు విడతలుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని మొదటి విడతగా ఈరోజు పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు కిల్లి కృపారాణి, కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ ,దువ్వాడ శ్రీనివాస్, ప్రిరియ సాయిరాజ్ జిల్లా కలెక్టర్ జె నివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటవివరాలు నమోదు చేయుటకు 13వతేది ఆఖరు

గుడ్లూరు (ప్రజాపాలన) : డిసెంబర్-10,గుడ్లూరు మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల పరిధిలో మినుము, పెసర,వేరుశనగ పంటలు తుఫాను కారణంగా దెబ్బతిని ఉంటే ,అటువంటి రైతులు, కౌలు రైతులు ఎవరైనా తమ వివరాలు ఆగ్రామాలలోని రైతుభరోసా కేంద్రాల్లో అంటించిన లిస్టులో తమ వివరాలు చూసుకొని,లేనిపక్షంలో రైతుభరోసా కేంద్రాలవద్ద తమ వివరాలు 13తేది మధ్యాహ్నం లోపు నమోదు చేసుకోవాలని తెలిపారు. 13వతేదీన మండలంలో పంటలునష్టపోయిన రైతులు, కౌలురైతుల వివరాలు ఉన్నతాధికారులకు పంపుటకు ఆఖరు తేది అని తెలిపారు. మండలస్థాయి లో ఇప్పటి వరకు 396హెక్టార్లలో మినుము,7హెక్టార్లలో పెసర,1హెక్టార్లో వేరుశనగను నమోదు చేశామని మండల వ్యవసాయ అధికారి గీత ప్రకాష్ తెలిపారు.

## 12న "మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసులు", గుడ్లూరు దేవాలయాల పరిశీలనకు రాక

గుడ్లూరు (ప్రజాపాలన) : డిసెంబర్-10:గుడ్లూరులోని పురాతన ఆలయం అయిన శ్రీ నీలకంఠెశ్వర దేవస్థానం అభివృద్ధికి సంబంధించి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలో భాగంగా డిసెంబర్ 12వతేదీన ఏర్పాటు చేయబోయే కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మాత్యులు గౌరవనీయులు శ్రీ వెల్లంపల్లి శ్రీనివాసులు, కందుకూరు శాసన సభ్యులు శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి వస్తున్నట్లు ఆలయ ఈ. ఒ.క్రిష్ణవేణి తెలిపారు.

## పరిశుభ్రతే మనపురోగతిపై మండల స్థాయిలో అవగాహన ర్యాలీ

### గుడ్లూరు ఎంపిడిఒ, ఎం. వెంకటేశ్వర్లు



గుడ్లూరు (ప్రజాపాలన) : డిసెంబర్-10:గుడ్లూరు మండల కేంద్రంలోని వెలుగుకార్యాలయంలో ఎంపిడిఒ వెంకటేశ్వర్లు ఆద్యర్యంలో పరిశుభ్రతే మనపురోగతి పై మండల స్థాయిలోని డ్వాక్రా సంఘాల మహిళలతో గొప్ప అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యర్థాలపై వ్యతిరేక పోరాటం చేయాలని కోరారు. మనం మనపరిసరాలు ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చూసించారు.అప్పుడే ప్రజలు రోగాలకు బలైపోకుండా ఆరోగ్యంగా ఉండగలుగుతారని తెలిపారు. అనంతరం డ్వాక్రా సంఘాల మహిళలతో గుడ్లూరు గ్రామంలో ర్యాలీ ద్వార గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎం. వెంకటేశ్వర్లు, వెలుగుకార్యాలయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తక్షణమే కల్వర్టు నిర్మించాలి



విశాఖపట్నం (ప్రజాపాలన) : అరకులోయ మండలం సిరాగం పంచాయతీ నడిమివలస పరిసర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా ఇంచార్జి పాచిపెంట. శాంతకుమారి సందర్శించారు. అనంతరం కల్వర్టుపై నీరు పారుతుండడం గమనించారు. కల్వర్టు గుండా సూమరుగ 12 గ్రామలున్నాయి వర్షాకాలం అయితే రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని,ఎండాకాలంలో కుడా వాహనాలు రాకపోకలకు వహదనచోదకులు తీవ్రఇబ్బందులు పడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనారోగ్య పరిస్థితులు తలెత్తినప్పుడు కనీసం అంబులెన్స్ కుడ రాలేని పరిస్థితి, తక్షణమే అధికారులు నూతన కల్వర్టు నిర్మాణం చేపట్టాలని ఇందులోభాగంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీపాచిపెంట.ధనలక్ష్మి, పి.మాలతి, జి.జ్ఞానసుందరి, జి.గురుమూర్తి, అప్పారావు, రాము, కార్యకర్తలు ఆయా గ్రామాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బోరింగ్ మరమ్మత్తులు దగ్గరుండి చేయించిన జనసేన కార్పోరేటర్

విశాఖపట్నం (ప్రజాపాలన) : విశాఖపశ్చిమ నియోజకవర్గం 62 వార్డు ప్రకాష్ నగర్‌లో గురువారం స్థానికుల అభ్యర్థన మేరకు 49 /61 బోరింగ్ మరమ్మత్తులు దగ్గరుండి చేయించిన "62 "వార్డు "భారతీయ జనతా పార్టీ అండ్ జనసేన "కార్పోరేటర్ అభ్యర్థి ములకలపల్లి ప్రకాష్. అనంతరం స్థానికులతో మాట్లాడి మీకు ఏ సమస్య వచ్చిన వెంటనే నేను స్పందిస్తానని హామీ ఇచ్చారు ఈయొక్క కార్యక్రమములోమేరుగ నూకరాజు, రాజమణి, జనసేన పార్టీ నాయకులు నడుపూరి తమరాజు, ఏస్ కే ఫరీద్, సురపతి రాంబాబు, మురిపిల్లి శ్రీను మరియు స్థానికులు పాల్గొన్నారు.

# 'వింత జబ్బుతో వచ్చిన వారెవరూ చనిపోలేదు'



ఏలూరు (ప్రజాపాలన) : పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో అంతుచిక్కని వ్యాధి తీవ్రత నెమ్మదిస్తోంది. అయిదోరోజు బాధితుల సంఖ్య తగ్గడంతో ఏలూరు ఊపిరి పీల్చుకుంది. ఇప్పటి వరకు స్థానిక పరీక్షల ఫలితాలు పరిశీలించిన అధికారులు ప్రస్తుతం కేంద్ర సంస్థలు ఇచ్చే నివేదికల కోసం ఎదురు చూస్తున్నారు. ఆయా కేంద్ర సంస్థలు ఈ వ్యాధి వ్యాపించడానికి గల కారణాలను శుక్రవారం నాటికి స్పష్టం చేయనున్నాయని సమాచారం. కాగా ఇప్పటి వరకు విజయవాడ ప్రభుత్వాసుపత్రికి 26 మంది బాధితులను తరలించగా.. ఇద్దరిని డిశ్చార్జి చేశారు. 24 మంది చికిత్స పొందుతున్నారు.

### ఏలూరు ఆస్పత్రికి సీఎస్ నీలం సాహ్నీ

ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి ఛీఫ్ సెక్రటరీ నీలం సాహ్నీ చేరుకునున్నారు. ఆసుపత్రిలోని భాదితులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. అనంతరం అధికారులతో సీఎస్ సమీక్షించనున్నారు.

### వింత వ్యాధితో చనిపోలేదు

ఇతర ఆరోగ్య సమస్యలతో ఏలూరు నుంచి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన వారిలో ఇద్దరు మృతి చెందారు. అప్పారావు అనే వ్యక్తి కోవిడ్‌తో, సుబ్బరావమ్మ అనే మహిళ టీబీతో మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ సందర్భంగా విజయవాడ ప్రభుత్వాసుపత్రి సుపరిండెండెంట్ డాక్టర్ శివశంకర్ మాట్లాడుతూ.. ఏలూరు నుంచి వింత జబ్బుతో వచ్చిన వారు ఎవరూ విజయవాడలో చికిత్స పొందుతూ చనిపోలేదని స్పష్టం చేశారు. ఏలూరు నుంచి వింత జబ్బుతో 25 మంది పేషేంట్లు చేరారని, ఇందులో ఇద్దరని డిశ్చార్జ్ చేశామని వెల్లడించారు. మిగిలిన 23 మంది ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. ఏలూరు నుంచి వేరే కారణాలతో ప్రతీ రోజూ రెగ్యులర్‌గా కేసులు వస్తుంటాయని.. అలా వచ్చిన వారిలో ఇద్దరు పేషెంట్లు చికిత్స పొందుతూ మరణించారని తెలిపారు. వీరికి ఏలూరు వింతజబ్బుతో వచ్చిన పేషేంట్లకి ఎలాంటి సంబంధం లేదన్నారు.

### వదంతులు నమ్మవద్దు

గురువారం జిల్లా ఆసుపత్రి ఏవీఆర్ మోహన్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం 47 మంది బాదితులు చికిత్స పొందుతున్నారన్నారు. ఇప్పటి వరకు ఒకరు మాత్రమే మృతి చెందారన్నారు. డిశ్చార్జి అయిన వారిని ఎప్పటికప్పుడు గ్రామసచివాలయ సిబ్బంది, డాక్టర్లు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. అన్ని విధాలుగా ఈ కేసులు తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. దయచేసి సోషల్ మీడియాలో వదంతులు నమ్మదని కోరారు. ఎన్ సిడిసి,ఎన్ఐఎన్ అన్ని కోణలో దర్యాప్తు చేస్తున్నారని పేర్కొన్నారు. మనుషులతో పాటు జంతువల సాంపిల్స్ సేకరిస్తున్నారని తెలిపారు. ఏలూరు చుట్టుపక్కల గ్రామాలలోను సాంపిల్స్ సేకరిస్తున్నారని. దాల్, రైస్, వెజిటేబుల్స్, రక్తనమూనాల సాంపిల్స్ సేకరిస్తున్నారని పేర్కొన్నారు. మూడో రోజు ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఢిల్లీ వైద్య నిపుణుల బృందం పర్యటించిందని, చికిత్స పొందుతున్న భాదితతో మాట్లాడి వివరాలు సేకరించారని తెలిపారు.

### సచివాలయాల్లో మెడికల్ క్యాంపులు..

ఏలూరులో 62 వార్డు సచివాలయాల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఒక వైద్యుడు, నర్సు, ఆరోగ్య సిబ్బంది, సచివా లయ సిబ్బందిని అందుబాటులో ఉంచారు. ఎవరికైనా అనా రోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే ప్రాథమిక చికిత్స అందిం చి నిమిషాల వ్యవధిలో 108 అంబులెన్సుల ద్వారా జిల్లా ఆస్పత్రికి తరలించేలా చర్యలు చేపట్టారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటా సర్వే చేస్తూ వివరాలు సేకరిస్తున్నారు.

### కేంద్ర బృందాలు ఏలూరులోనే..

కేంద్ర బృందాలు, వైద్య నిపుణుల బృందాలు ఏలూరులోనే మకాం వేసి అంతు చిక్కని వ్యాధికి గల కారణాలను అన్వేషిస్తు న్నాయి. వివిధ విభాగాల నుంచి పంపించిన కేంద్ర వైద్య బృందం, మంగళగిరి ఎయిమ్స్ బృందం, ఏఐఏ బృందం, ఐపీఎం, ఐఆర్‌సీఐ బృందాలు ప్రస్తుతం ఏలూరులోనే ఉండి బాధితులకు అందే వైద్యంతోపాటుగా కోలుకున్న వారి స్థితిగ తులను తెలుసుకుంటున్నాయి. ఈ బృందాలు ఏలూరులో పరిశీలిస్తున్నాయి. ఆహార పదార్థాలు, పాలు, కూరగాయలు, నివసించే ప్రాంతాల్లో ఉండే మట్టినీ పరీక్షిస్తున్నాయి. నీరు వచ్చే ప్రాంతాలు, పంట ప్రాంతాలను పరిశీలిస్తున్నాయి.

# దయచేసి వినండి.. ప్రత్యేక రైళ్ల వేళల్లో మార్పులు

విజయవాడ (ప్రజాపాలన) : ప్రయాణికుల రద్దీ దృష్ట్యా రైల్వే శాఖ నడుపుతున్న కొన్ని ప్రత్యేక రైళ్లలో తేదీలు, బయలుదేరే సమయం, చేరుకునే సమయాల్లో మార్పులు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఆయా రైళ్లలో రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులు ఈ మార్పులను గమనించి తమ ప్రయాణాలను కొనసాగించుకోవాలని పేర్కొన్నారు. భువనేశ్వర్–తిరుపతి ప్రత్యేక వారాంతపు రైలు (08479) ఈ నెల 12 నుంచి 26 వరకూ ప్రతి శనివారం మధ్యాహ్నం 12 గంటలకు బదులు 12.10కి బయలుదేరుతుంది. తిరుపతికి ఉదయం 8.45కి బదులు 8.10కి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (08480) ఈ నెల 13 నుంచి 27 వరకూ ప్రతి ఆదివారం మధ్యాహ్నం 12.15కి బదులు 10.25కి తిరుపతిలో బయలుదేరుతుంది. భువనేశ్వర్‌కు ఉదయం 9.30కి బదులుగా 5.55కే చేరుకుంటుంది. భువనేశ్వర్–చెన్నై సెంట్రల్ ప్రత్యేక వారాంతపు రైలు (02839) ఈ నెల 17 నుంచి 31 వరకూ ప్రతి గురువారం ఉదయం 12 గంటలకు బదులుగా 12.10కి భువనేశ్వర్‌లో బయలుదేరుతుంది. చెన్నై సెంట్రల్‌కు ఉదయం 8.55కి బదులు 7.40కే చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (02840) ఈ నెల 18 నుంచి జనవరి 1 వరకూ ప్రతి శుక్రవారం రాత్రి 9.10కి బదులు 10 గంటలకు చెన్నై సెంట్రల్‌లో బయలుదేరుతుంది. భువనేశ్వర్‌కు సాయంత్రం 5.25కి బదులు ఉదయం 5.55కి చేరుకుంటుంది. భువనేశ్వర్–బెంగళూరు ప్రత్యేక వారాంతపు రైలు (02845) ఈ నెల 13 నుంచి 27 వరకూ ప్రతి ఆదివారం ఉదయం 7.30 గంటలకు భువనేశ్వర్‌లో బయలుదేరుతుంది. బెంగళూరుకు ఉదయం 10.50కి బదులు 9.50కే చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (02846) ఈ నెల 15 నుంచి 29 వరకూ ప్రతి మంగళవారం ఉదయం 8.25కి బదులు సాయంత్రం 4.45కి బెంగళూరులో బయలుదేరుతుంది. భువనేశ్వర్‌కు ఉదయం 11.15కి బదులుగా సాయంత్రం 6.15కి చేరుకుంటుంది. భువనేశ్వర్–పుదుచ్చేరి ప్రత్యేక వారాంతపు రైలు (02898) ఈ నెల 15 నుంచి 29 వరకూ ప్రతి మంగళవారం ఉదయం 12 గంటలకు బదులు 12.10కి భువనేశ్వర్‌లో బయలుదేరుతుంది. పుదుచ్చేరికి మధ్యాహ్నం 12.40కి బదులుగా 12.10కే చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (02897) ఈ నెల 16 నుంచి 30 వరకూ ప్రతి బుధవారం సాయంత్రం 4.45కి పుదుచ్చేరిలో బయలుదేరుతుంది. భువనేశ్వర్‌కి సాయంత్రం 6.55కి బదులు 6.10కే చేరుకుంటుంది. భువనేశ్వర్–రామేశ్వరం ప్రత్యేక వారంతపు రైలు (08496) ఈ నెల 11 నుంచి 25 వరకూ ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు బదులు 12.10కి భువనేశ్వర్‌లో బయలుదేరుతుంది. రామేశ్వరానికి రాత్రి 11 గంటలకు బదులు 10.35కే చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (08495) ఈ నెల 13 నుంచి 27 వరకూ ప్రతి ఆదివారం ఉదయం 8.40కి బదులుగా 8.50కి రామేశ్వరంలో బయలుదేరుతుంది. భువనేశ్వర్‌కు సాయంత్రం 6.55కి బదులు 6.10కే చేరుకుంటుంది. పూరి–చెన్నై సెంట్రల్ ప్రత్యేక వారాంతపు రైలు (02859) ఈ నెల 13 నుంచి 27 వరకూ ప్రతి ఆదివారం సాయంత్రం 5.30కి పూరిలో బయలుదేరుతుంది. చెన్నై సెంట్రల్‌కు మధ్యాహ్నం 2.55కి బదులు 1.50కే చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (02860) ఈ నెల 14 నుంచి 28 వరకూ ప్రతి సోమవారం సాయంత్రం 4.25కి చెన్నై సెంట్రల్‌లో బయలుదేరుతుంది. పూరీకి మధ్యాహ్నం 3.15కి బదులుగా 1.45కే చేరుకుంటుంది. విశాఖపట్నం–హజ్రత్ నిజాముద్దీన్ ప్రత్యేక రైలు (02851) ఈ నెల 11 నుంచి 28 వరకూ ప్రతి సోమ, శుక్రవారం ఉదయం 8.20కి విశాఖపట్నంలో బయలుదేరుతుంది. హజ్రత్ నిజాముద్దీన్‌కు సాయంత్రం 5.10కి బదులు 5 గంటలకే చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (02852) హజ్రత్ నిజాముద్దీన్‌లో ఉదయం 5.50కి బదులు 5.10కి బయలుదేరుతుంది. విశాఖపట్నానికి సాయంత్రం 5.30కి బదులుగా 2.15కే చేరుకుంటుంది. విశాఖపట్నం–చెన్నై సెంట్రల్ ప్రత్యేక రైలు (02869) ఈ నెల 14 నుంచి 28 వరకూ ప్రతి సోమవారం రాత్రి 7.05కి విశాఖపట్నంలో బయలుదేరుతుంది. చెన్నై సెంట్రల్‌కు ఉదయం 8.55కి బదులుగా 7.40కే చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (02870) ఈ నెల 15 నుంచి 29 వరకూ ప్రతి మంగళవారం రాత్రి 9.10కి బదులుగా ఉదయం 10 గంటలకు చెన్నై సెంట్రల్‌లో బయలుదేరుతుంది. విశాఖపట్నానికి ఉదయం 10.30కి బదులుగా రాత్రి 10.30కి చేరుకుంటుంది. విశాఖపట్నం–కడప ప్రత్యేక రైలు (07488) ఈ నెల 12 నుంచి 31 వరకూ ప్రతి రోజూ మధ్యాహ్నం 2 గంటలకు విశాఖపట్నంలో బయలుదేరుతుంది.

# అశోక్ గజపతిపై తిరుగుబాటు

- జిల్లా కేంద్రం సాక్షిగా బట్టబయలైన వర్గ విభేదాలు
- వేరు కుంపటి పెట్టిన మాజీ ఎమ్మెల్యే మీసాల గీత
- కొత్తగా ఏర్పాటైన పార్టీ కార్యాలయం



విజయనగరం (ప్రజాపాలన) : జిల్లాలో తెలుగుదేశం పార్టీకి గడ్డు పరిస్థితులు మొదలై చాలా కాలమైంది. 2019 ఎన్నికల ముందు ఆ పార్టీకి జిల్లాలో ఏడుగురు శాసన సభ్యులుండేవారు. వీరిలో బొబ్బిలి రాజు రాష్ట్ర మంత్రిగా ఉండగా, కేంద్ర మంత్రిగా అశోక్‌గజపతిరాజు కొనసాగారు. అప్పుడు మహంతి చిన్నంనాయుడు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా పనిచేసే వారు. జిల్లాకే కాదు రాష్ట్ర టీడీపీకి కూడా అశోక్ గజపతే పెద్దదిక్కుగా భావించేవారు. జిల్లా పార్టీ మొత్తం ఆయన కనుసన్నల్లోనే నడిచేది. ఆయన మాత్రం జిల్లాలో ఏ కార్యక్రమాన్ని నిర్వహించేవారు కాదు. పార్టీ కార్యక్రమాలకు కూడా వచ్చే వారు కాదు. పూర్తిగా ఢిల్లీ లేదా బంగ్లాకు పరిమితమైపోయేవారు. అదే సమయంలో ఆయన కుమార్తె అదితి గజపతి రంగంలోకి దిగారు.

### విజయనగరంలో ఏర్పాటైన కొత్త కార్యాలయం

పార్టీ కేడర్‌కు అడపాదడపా దర్శనమిస్తూ, అప్పుడప్పుడు కార్యక్రమాల్లో మెరిసేవారు. అప్పుడు విజయనగరం ఎమ్మెల్యేగా మీసాల గీత ఉన్నారు. పేరుకి ఆమె ఎమ్మెల్యేగానీ, నియోజకవర్గంలో ఆమెకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకుండా చేయాలని అశోక్, అదితి ప్రయత్నించారు. అదే సమయంలో విశాఖపట్నానికి చెందిన అప్పటి రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావుకు జిల్లాను చక్కబెట్టే బాధ్య తలు అప్పగించారు టీడీపీ అధినేత చంద్రబాబు. అప్పుడే అశోక్ పతనం అధికారికంగా మొదలైందని చెప్పవచ్చు.

### గంటా ప్రవేశంతో పార్టీలో ముసలం

జిల్లాలో గంటా శ్రీనివాసరావు పెత్తనం మొదలైన తరువాత మీసాలగీత, గజపతినగరం అప్పటి ఎమ్మెల్యే కె.ఎ.నాయు డు వంటి వారు గంటా పంచన చేరారు. వీరంతా ఒక వర్గంగా ఏర్పడ్డారు. ఈ విషయాన్ని అధినేత వద్ద చూపించుకుని గత ఎన్నికల్లో మీసాల గీతకు పార్టీ టిక్కెట్టు రాకుండా చేశా రు అశోక్. ఆమె స్థానంలో తన కుమార్తె అదితి గజపతిని పార్టీ తరపున ఎన్నికల బరిలో దింపారు. బీసీ మహిళకు వెన్నుపోటు పొడిచి తెచ్చుకున్న టిక్కెట్టుతో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం ముందు నిలవలేక, కుమార్తెను గెలిపించుకోలేక, ఎంపీగా తానూ విజయం సాధించలేక ఘోర పరాజ యం పాలయ్యారు. అంతే కాదు అశోక్ పెద్దదిక్కుగా ఉన్న జిల్లాలో టీడీపీకి ఒక్కటంటే ఒక్క ఎమ్మెల్యే స్థానం కూడా రాకుండా పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. అయినా దానికి ఆయన ఏమాత్రం బాధపడలేదు. నైతిక బాధ్యత వహించి పార్టీ నుంచి తప్పుకోలేదు. పైపెచ్చు ఇటీవల జరిగిన పార్టీ నియామకాల్లో తన కుమార్తె అదితి గజపతికి విజయనగరం నియోజకవర్గ ఇన్చార్జ్ బాధ్యతలు ఇప్పించుకున్నారు.

### రాచరిక పెత్తనానికి చరమ'గీతం'

జిల్లా టీడీపీ సమావేశాలు, పత్రికా సమావేశాలను అశోక్ గజపతి బంగ్లా ఆవరణలోని చెట్టుకిందే నిర్వహించడమేది ఎప్పటి నుంచో కొనసాగుతోంది. కానీ ఈ సమావేశాలకు గానీ, పార్టీ కార్యక్రమాలకు గానీ తనకు ఎలాంటి సమాచా రం లేకపోవడంతో, ఎన్నికల ముందు నుంచీ జరుగుతున్న పరిణామాలకు మనస్తాపంతో ఉన్న మీసాలగీత టీడీపీకి మరో కార్యాలయం అవసరమనే నిర్ణయానికి వచ్చారు. ఆమెకు మొదటి నుంచీ తోడుగా ఉన్న కె.ఎ.నాయుడు, మరికొంత మంది జిల్లా నేతలు మద్దతు పలికారు. అంతే విజయనగరంలో కె.ఎ.నాయుడుకు చెందిన భవనంలోనే కొత్త కార్యాలయాన్ని బుధవారం తెరిచారు. ఊహించని ఈ హఠా త్ పరిణామానికి అశోక్ గజపతి షాక్‌కు గురయ్యారు. టీడీపీ ని అస్థిరపరచాలనే ఉద్దేశంతో అధికారపార్టీ నేతలే మీసాల గీతతో వేరు కుంపటి పెట్టించారని ఆయన ఆరోపించారు. కానీ గీత మాత్రం తరతరాల రాచరిక పెత్తనానికి చరమగీతం పాడేందుకే తాను పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించానని చెబుతున్నారు.

### వ్యూహం పెద్దదే...

అశోక్‌కుగానీ, విజయనగరం నియోజకవర్గ ఇన్చార్జ్‌గా ఉన్న అదితి జగపతికి గానీ, విజయనగరం పార్లమెంటరీ జిల్లా ఇన్చార్జ్‌గా ఇటీవలే నియమితులైన కిమిడి నాగార్జునకుగానీ చెప్పకుండా, వారిని ఆహ్వానించకుండా స్వతంత్రంగా నిర్ణ యం తీసుకుని పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారంటే దీనివెనుక భారీ వ్యూహాలే ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నా యి. మరోవైపు ఈ వ్యవహారంపై పార్టీ అధిష్టానం ఇంతవరకూ స్పందించలేదంటే పార్టీలో తన స్థానం, ప్రాధాన్యం ఏమిటో అర్థం చేసుకుంటున్న అశోక్ భవిష్యత్‌పై ఆలోచనలో పడ్డారనేది బంగ్లా వేగుల మాట. ఏది ఏమైనా జిల్లాలో ఏమీ లేని టీడీపీ ఇప్పుడు ఇలా రెండు ముక్కలవ్వడం పార్టీ నేత లు తమ వర్గాలను బహిర్గతం చేయడం తీవ్ర చర్చకు దారితీసింది. అధికారంలో ఉన్నప్పుడు పార్టీ కార్యాలయం ఏర్పా టు చేయలేక స్థలపరిశీలనకే పరిమితమైన మీసాల గీత ఇ ప్పుడు కొత్త కుంపటి పెట్టుకుని మాత్రం సాధించేదేముంద ని అశోక్ వర్గం అంటుంటే, జిల్లా టీడీపీలో అశోక్‌గజపతి శ కం ముగింపునకు చేరినట్టేనని గీత వర్గం ప్రచారం చేస్తోంది.

# జగనన్న జీవనక్రాంతి కాదు.. జగనన్న భ్రాంతి: పట్టాభి



అమరావతి (ప్రజాపాలన) : జగనన్న జీవనక్రాంతి కాదు.. జగనన్న భ్రాంతిలా ఉందని టీడీపీ సీనియర్ నాయకుడు పట్టాభి వ్యాఖ్యానించారు. 38 లక్షల గొర్రెలు, మేకలను అల్లనాగ్రూప్‌కి కట్టబెట్టడానికి ప్రభుత్వం సిద్ధమైందని ఆరోపించారు. పాడిపరిశ్రమను అమూల్ సంస్థకు ధారాదత్తం చేశారని మండిపడ్డారు. జగనన్న జీవనక్రాంతి పేరుతో మరో క్విడ్ ప్రోకో దోపిడీకి తెరలేపారని ఎద్దేవ చేశారు. నచ్చిన కంపెనీలకు దోచిపెట్టడానికి రాష్ట్రమేమీ జగన్ జాగీరు కాదని తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్ రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. జగన్ అనాలోచిత నిర్ణయాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. పాలనను గాలికొదిలేశారని మండిపడ్డారు.

# 2024లో బీజేపీ అధికారంలోకి వస్తే..

### సోము వీర్రాజు



కడప (ప్రజాపాలన) : 2024లో బీజేపీ అధికారంలోకి వస్తే.. ఏపీలోని అన్ని ప్రాజెక్ట్‌ల్ని పూర్తి చేస్తామని ఆ పార్టీ నేత సోము వీర్రాజు స్పష్టం చేశారు. రూ. 40 వేల కోట్లతో ప్రాజెక్టులం నిర్మిస్తామని సీఎం జగన్ చెప్తున్నారని, ప్రాజెక్టులకు అన్ని వేల కోట్లు అవసరం లేదని తోసిపుచ్చారు. రూ.1,800 కోట్లతో కేంద్రం అమరావతిలో ఎయిమ్స్ ఆస్పత్రి నిర్మించిందని తెలిపారు. రూ.7,200 కోట్లతో టీడీపీ అధినేత చంద్రబాబు ఎందుకు అమరావతి నిర్మించలేక పోయారు? అని సోము వీర్రాజు ప్రశ్నించారు. గురువారం జిల్లాలో సోము వీర్రాజు పర్యటించారు. ఉదయం 9 గంటలకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల కార్యకర్తలతో స్థానిక కడప – రాయచోటి రోడ్డులోని ఎంకే కల్యాణ మండపంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లాలోని బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకృతి కాంతకు ఎన్నెన్ని హొయలో..

### పర్యాటకులను ఆకర్షిస్తున్న గిరిప్రియ వంతెన



సీలేరు (ప్రజాపాలన) : ప్రకృతి కాంతకు ఎన్నెన్ని హొయలో.. పదము కదిపితే ఎన్నెన్ని లయలో.. అందమైన భానోదయాలు.. ఆహ్లాదకరమైన సాయంత్రాలు.. పచ్చని కొండల్ని పెనవేసుకుపోయిన మంచు తెరలు.. ధవళ కాంతులతో మెరిసిపోయే జలపాతాలు.. సెలయేళ్లు.. అడుగడుగునా అందాలు ఆవిష్కృతమయ్యే ఆ మనోహర లోకం విశాఖ మన్యం. శీతాకాలం కావడంతో సీలేరు పరిసర ప్రాంతాల్లో దట్టంగా కురుస్తున్న మంచువానతో ప్రకృతి కనువిందు చేస్తోంది. తెల్లవారుజామున సూర్యోదయం నుంచి సాయంత్రం సంధ్యవేళ వరకు ప్రకృతి ఆవిష్కరించే అందాలు పర్యాటకుల్ని పరవశింపజేస్తున్నాయి.

### సాయంత్రం సంధ్య వేళ బలిమెల జలాశయం

సీలేరు గుంటవాడ, బలిమెల జలాశయాల్లో పడమటి సంధ్యారాగం మధురాతి మధురం. ఆంధ్రా–ఒడిశా సరిహద్దుల్లో డుడుమ జలపాతం మైమరపిస్తే.. రెండు కొండల మధ్య నుంచి పొగమంచు పర్యాటకులను ఆహ్వానిస్తుంటుంది. అదే సమీప ప్రాంతంలో గిరిప్రియ వంతెన కూడా కనువిందు చేస్తుంది. శీతాకాలం కావడంతో రాష్ట్రం నలుమూలల నుంచి ఇక్కడి ప్రకృతి అందాలను వీక్షించేందుకు పర్యాటకులు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు.

# వినుకొండ ఎమ్మెల్యేపై విరుచుకుపడ్డ జీవీ ఆంజనేయులు

గుంటూరు (ప్రజాపాలన) : వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు భూకబ్జాలకు పాల్పడుతున్నారని నరసరావుపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు ఆరోపించారు. పేదలకు ఇళ్ళ స్థలాల పేరుతో కోట్లాది రూపాయల ప్రభుత్వ సొమ్ము దోచుకున్నారని అన్నారు. ఎందుకు పనికి రాని తన వంద ఎకరాల పొలాన్ని అధిక ధరకు ప్రభుత్వానికి అంటగట్టారని మండిపడ్డారు. వీసి నరసింహ రెడ్డి భూమిని మోసం చేసి తక్కువ ధరకు కొట్టేశారని... అర్బన్ హౌసింగ్‌ని గాలికి వదిలేశారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. టిడ్కో ఇళ్లను తక్షణమే లబ్ధిదారులకు అందజేయాలని జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు.

# ఎంసెట్ క్వాలిఫైడ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు బోధనా రుసుములు, ఆప్షన్ల ఎంపిక ప్రక్రియ సత్వరమే చేపట్టేందుకు చర్యలు చేపట్టాలి

విజయవాడ (ప్రజాపాలన) : సాంకేతిక విద్యా ప్రవేశాలకు రోజులతరబడి నిరీక్షణ తప్పడం లేదు. ఎంసెట్‌లో క్వాలిఫై అయ్యి ఇంజనీరింగ్, బిఫార్మసీలలో ప్రవేశాలు పొందేందుకు 85,702 మంది విద్యార్థులు గత నెల రోజులుగా ఎదురు చూస్తున్నారు. కళాశాలలకు ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణశాఖ మొదటిసారిగా బోధనా రుసుములను ఖరారు చేసింది. వీటిని నిర్ధారిస్తూ ప్రభుత్వం ఇప్పటివరకు ఉత్తర్వులు ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో ఎంసెట్ ఇంజనీరింగ్ ప్రవేశాల కౌన్సిలింగ్‌కు నోటిఫికేషన్ ఇచ్చి నెల గడచినా ఉన్నత విద్యాశాఖ ఇంతవరకు కళాశాలల బోధనా రుసుములను ప్రకటించలేదు.

ఫలితంగా విద్యార్థులకు కళాశాలలు, సీట్ల ఎంపిక ప్రక్రియ నిలిచిపోయింది. నిబంధనల ప్రకారం రుసుములు, కళాశాలలు, సీట్ల సంఖ్య తేలిన తరువాత కౌన్సిలింగ్ ప్రకటన ఇవ్వాల్సి ఉండగా, ముందుగానే కౌన్సిలింగ్ చేపట్టారు. ఫీజులు, కళాశాలల సీట్ల విషయాల్లో జాప్యం కారణంగా కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రహసనంగా మారింది. ఇప్పటికే ప్రాసెసింగ్ రుసుము, ధృవపత్రాల పరిశీలన పూర్తి చేసుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కళాశాలలో కోర్సుల ఎంపిక, ఆప్షన్ల నమోదు కోసం ఎదురుచూస్తున్నారు.

అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసిటిఈ) డిసెంబర్ 1 నుండి తరగతులు ప్రారంభించాలని చెప్పింది. ఇతర రాష్ట్రాల్లో ప్రవేశాల ప్రక్రియ ముగిసినా ఏపీలో మొదటి విడత కౌన్సిలింగ్‌పై కూడా స్పష్టత రావడం లేదు. ఆప్షన్ల ఎంపిక ప్రక్రియ ఎప్పుడు ప్రారంభమవుతుందని విద్యార్థులు ఫోన్లు చేస్తున్నా అధికారుల నుండి సమాధానం కరువైంది. ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, ధృవపత్రాల పరిశీలనకు గడువు ఒకసారి పొడిగించినా బోధనా రుసుములు, కళాశాలల జాబితా ఇంకా సిద్ధం కాకపోవడంతో చివరికి ధృవపత్రాల పరిశీలన నిలిపివేశారు. సహాయ కేంద్రాలను కూడా మూసివేశారు. రాష్ట్రంలో ఎక్కువ ఇంజనీరింగ్ కళాశాలలు జెఎన్‌టియు, కాకినాడ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్నాయి. జెఎన్‌టియు అనుబంధ గుర్తింపు కళాశాలల సీట్ల వివరాలను ఇప్పటివరకు కన్వీనర్‌కు అందించలేదు. కావున తక్షణమే కళాశాలల బోధనా రుసుములపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలి. గుర్తింపు ఉన్న కళాశాలల సంఖ్యను ప్రకటించాలి. ఎంసెట్ విద్యార్థులకు సీట్ల కేటాయింపు ప్రక్రియను పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ కోరారు.



# కియరా వర్సెస్ కృతి! క్రిష్ 4 జాక్ పాట్ ఎవరికి?!

వార్ రూపంలో బ్లాక్‌బస్టర్ అందుకున్నాడు బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్. గత సంవత్సరం అతడికి అన్నిరకాలుగా కలిసొచ్చింది. అయితే ఈపాటికే ప్రారంభం అవుతుంది అనుకున్న క్రిష్ 4 కి సంబంధించిన అధికారిక ప్రకటన అయితే ఏదీ వెలువరించలేకపోవడం హృతిక్ అభిమానుల్ని తీవ్రంగా నిరాశపరిచింది. ప్రతిసారీ ఇదిగో వస్తున్నాం అదిగో వస్తున్నాం! అంటున్నా కానీ క్రిష్ ఫ్రాంఛైజీ కొత్త సినిమాపై సరైన సమాచారం లేదు. వార్ బాక్సాఫీస్ వద్ద 300కోట్ల వసూళ్లను సాధించింది. కానీ సదరు స్టార్ హీరో అప్పటి నుండి ఎటువంటి ప్రకటనలు చేయలేదు. కొత్త ప్రాజెక్ట్ కోసం ప్రిపేర్ చేయడం కూడా ప్రారంభించలేదు. తాజా నివేదిక ప్రకారం.. హృతిక్ హాట్ స్టార్ మూవీ కోసం ప్రిపరేషన్ లో ఉన్నాడని తెలిసింది. అది డిజిటల్ రంగంలో తనకు పెద్ద అరంగేట్రం అవుతుంది. దీంతో పాటే త్వరలో ప్రకటించబోయే చిత్రం క్రిష్ 4 అని కూడా తాజాగా లీకులందాయి. హృతిక్ డాడీ రాకేశ్ రోషన్ ఇప్పటికే స్క్రిప్ట్ పని ముగించారు. ప్రస్తుతం ఆయన కథానాయికల వేటలో ఉన్నారు. క్రిష్ 4 కోసం కియరా లేదా కృతి ఇద్దరినీ సంప్రదించే అవకాశం ఉందని తెలిసింది. ఇందులో ఇద్దరు హీరోయిన్లు నటించేందుకు స్కోప్ ఉండగా.. ఆ ఇద్దరికీ ఛాన్సుంటుందా లేకపోతే ఎవరో ఒకరిని ఎంపిక చేసే వేరొక నాయిక కోసం ప్రయత్నిస్తారా అన్నది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం కియరా.. కృతి సనోన్ ఇద్దరూ బిజీ స్టార్లు. సదరు భామల కాల్షీట్లు లాక్ అయ్యి ఉన్నాయని తెలుస్తోంది. కృతి ఐదు చిత్రాలతో బిజీగా ఉండగా కియరా కూడా చెప్పుకోదగ్గ సినిమాలు చేస్తోంది. అయితే కియరాకు మాత్రం నిర్మాత రాకేష్ రోషన్ ఇటీవల టచ్ లోకి వెళ్లారట. కియరా ఓకే అయ్యాక కూడా కృతికి ఛాన్సుంటుంది. అయితే తన నుంచి స్పందన రావాల్సి ఉందిట. మరి క్రేజీ ఫ్రాంఛైజీలో జాక్ పాట్ కొట్టే నాయికలు ఎవరు?అన్నది కాస్త వేచి చూస్తే కానీ తెలీదు. భారతదేశంలో 2021-22 సీజన్‌కి సరిపడా వరుస పాన్ ఇండియా సినిమాలతో మోతెక్కిస్తున్న డార్లింగ్ ప్రభాస్‌కి ధీటైన ప్లాన్ హృతిక్ చేస్తున్నారనే దీనిని బట్టి అర్థమవుతోంది. యష్ రాజ్ సంస్థ నుంచి 2021 లో భారీ పాన్ ఇండియా సినిమాలు రానున్నాయి.



# జనాలు మర్చిపోయిన రానా '1945' రాబోతుంది



రానా హీరోగా రెజీనా హీరోయిన్ గా '1945' అనే సినిమా తెరకెక్కింది. తమిళ దర్శకుడు సత్యశివ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాను తెలుగుతో పాటు తమిళం మరియు హిందీలో కూడా విడుదల చేయబోతున్నట్లుగా అప్పుడు చెప్పాడు. మూడు సంవత్సరాల క్రితం తెరకెక్కిన ఈ సినిమా అనేక కారణాల వల్ల మధ్యలో ఆగిపోయింది. సినిమా షూటింగ్ మళ్లీ పునః ప్రారంభం అవుతుంది అనుకున్న ప్రతి సారి కూడా సినిమాను పక్కకు పెడుతూ వచ్చారు. ఎట్టకేలకు ఈ సినిమాను పూర్తి చేసి విడుదల చేస్తాం అంటూ తెలుగు వర్షన్ నిర్మాత అయిన సి కళ్యాణ్ క్లారిటీ ఇచ్చాడు. ఈ సినిమాలో రానా స్వాతంత్ర్య సమరయోధుడు అయిన సుభాష్ చంద్రబోస్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఆర్మీ ఆఫీసర్‌గా రానా కనిపించబోతుండగా రెజీనా ఆయన ప్రేయసిగా నటిస్తున్నట్లుగా అప్పట్లో వార్తలు వచ్చాయి. సినిమా పై అప్పట్లో సినీ వర్గాల్లో చాలా ఆసక్తి వ్యక్తం అయ్యింది. జనాలకు సినిమా రీచ్ అయ్యే సమయానికి ఏవో కారణాల వల్ల సినిమాను పక్కకు పెట్టేశారు. మూడు సంవత్సరాలు రానా సినిమా పక్కకు పెట్టడంతో జనాలు ఆ సినిమా గురించి మర్చి పోయారు. జనాలు పూర్తిగా మర్చి పోయిన ఈ సమయంలో మళ్లీ ఆ సినిమాను విడుదల చేస్తామంటూ సి కళ్యాణ్ ప్రకటించడం చర్చనీయాంశం అయ్యింది. ఆగిపోయిన ఆ సినిమాను మళ్లీ తీసుకు రావడం అనేది సాధ్యమేనా అనేది చూడాలి.

# అక్కినేని హీరో మూవీ రిలీజ్ డేట్ అందుకే అనౌన్స్ చేయడం లేదా..?

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య - నేచురల్ బ్యూటీ సాయి పల్లవి జంటగా నటిస్తున్న తాజా చిత్రం "లవ్ స్టోరీ". సెన్సిబుల్ డైరెక్టర్ గా పేరు తెచ్చుకున్న శేఖర్ కమ్ముల ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. సోనాలి నారంగ్ సమర్పణలో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్ పై నారాయణదాస్ కె నారంగ్ - పుష్కర్ రామ్మోహన్ రావ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కోవిడ్ నేపథ్యంలో తిరిగి ప్రారంభమైన ఈ చిత్ర షూటింగ్ ఇప్పటికే పూర్తి చేశారు. అయితే ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా విడుదలపై ఇంతవరకు స్పష్టత రాలేదు. ఇప్పుడిప్పుడే థియేటర్స్ రీ ఓపెన్ అవుతున్న నేపథ్యంలో సంక్రాంతి కానుకగా 'లవ్ స్టోరీ' చిత్రాన్ని రిలీజ్ చేసే అవకాశం ఉందని అనుకున్నారు. అయితే సినీ వర్గాల్లో వినిపిస్తున్న టాక్ ప్రకారం ఇంకా 'లవ్ స్టోరీ' విడుదల తేదీ ఫిక్స్ చేయలేదట. 'లవ్ స్టోరీ' చిత్రాన్ని మేకర్స్ సుమారు 35 కోట్ల ఖర్చు పెట్టి తీశారు. అంటే ఇప్పుడు ప్రాఫిట్ లో ఉండాలంటే అన్నీ రైట్స్ కలిపి 40 కోట్ల వరకు బిజినెస్ చేయాల్సి ఉంటుంది. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆ స్థాయిలో బిజినెస్ జరగడం లేదనే టాక్ వస్తోంది. శేఖర్ కమ్ముల సినిమాలంటేనే ఏ క్లాస్ సినిమా అని ఆడియన్స్ ఫిక్స్ అవుతుంటారు. 'ఫిదా' మూవీ కూడా సాయి పల్లవి మరియు మెగా ఫ్యాన్స్ కారణంగా ఎక్కువ వసూళ్లు రాబట్టిందనే టాక్ ఉంది. అందులోనూ సాయి పల్లవి డెబ్యూ మూవీ కావడంతో కుర్రకారు ఈ చిత్రాన్ని తెగ చూశారు. కానీ ఇప్పుడు సాయిపల్లవి అంటేనే జనాలకు బోర్ కొట్టిందనే కామెంట్స్ వినిపిస్తుంటాయి. నాగ చైతన్య ఇంకా బీ సీ సెంటర్స్ లో సాలిడ్ ఓపెనింగ్స్ రాబట్టలేదు. ఈ నేపథ్యంలో 'లవ్ స్టోరీ' పరిస్థితి ఎలా ఉంటుందో అని ఫిలిం సర్కిల్స్ లో అనుకుంటున్నారు.



# నేచురల్ స్టార్ 'శ్యామ్ సింగ రాయ్' షూటింగ్ ప్రారంభం..!



సహజమైన నటనతో టాలీవుడ్ లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న నేచురల్ స్టార్ నాని మరో వైవిధ్యమైన సినిమాతో వస్తున్నాడు. "శ్యామ్ సింగ రాయ్" అనే డిఫరెంట్ టైటిల్ తో తెరకెక్కనున్న ఈ చిత్రానికి 'టాక్సీవాలా' ఫేమ్ రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వం వహించనున్నారు. నిహారిక ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో ప్రొడక్షన్ నెం. 1గా వస్తున్న ఈ చిత్రాన్ని వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్నారు. నాని కెరీర్లోనే అత్యధిక బడ్జెట్ తో భారీ స్కేల్ లో ఈ సినిమా రూపొందనుంది. ఇందులో నాని కి జోడీగా నేచురల్ బ్యూటీ సాయి పల్లవి - గార్జియస్ కృతి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈరోజు గురువారం హైదరాబాద్ లో 'శ్యామ్ సింగ రాయ్' చిత్రాన్ని పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించారు. 'శ్యామ్ సింగ రాయ్' ముహూర్తపు సన్నివేశానికి నాని తండ్రి గంటా రాంబాబు క్లాప్ కొట్టారు. యువ దర్శకుడు మేర్లపాక గాంధీ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. నాని - సాయి పల్లవి - కృతి శెట్టి లతో ముహూర్తపు సన్నివేశానికి బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి గౌరవ దర్శకత్వం వహించారు. దర్శకులు శివ నిర్వాణ - వెంకీ కుడుముల స్క్రిప్ట్ ని మేకర్స్ చేతికి అందించారు. కలకత్తా బ్యాక్ డ్రాప్ లో రూపొందే ఈ హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్ కి సత్యదేవ్ జంగా ఒరిజినల్ స్టోరీ అందిస్తున్నారు. మెలోడీ సాంగ్స్ స్పెషలిస్ట్ మిక్కీ జె.మేయర్ సంగీతం సమకూరుస్తుండగా.. సాను జాన్ వర్గేష్ సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరించనున్నాడు. నవీన్ నూలి ఎడిటింగ్ వర్క్ చేయనున్నారు. ఈ చిత్రంలో నాని ఇంతకముందు చేయని డిఫరెంట్ షేడ్స్ ఉన్న ఛాలెంజింగ్ రోల్ లో నటించనున్నాడు. 'శ్యామ్ సింగ రాయ్' మూవీ రెగ్యులర్ షూటింగ్ ఈ నెలలో ప్రారంభమవుతుందని మేకర్స్ ప్రకటించారు.

# నిహారిక పెళ్లి.. పర్ఫెక్ట్ బ్యూటిఫుల్ కపుల్



కుందనపు బొమ్మ నిహారిక పెళ్లిలో ముచ్చటైన జంట ఎవరు? పెళ్లిలో అతిథులు ప్రేక్షక మహాశయుల దృష్టిని ప్రత్యేకంగా ఆకర్షించిన జంట ఎవరు? కాంపిటీషన్ పెడితే ఎవరికి ఎక్కువ ఓటింగ్ ఎవరికి దక్కుతుంది? అంటే నిశ్శందేహంగా.. స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ - స్నేహ జంటకే అందరి ఓటు. క్యూట్ లవ్ లీ పెయిర్ గా పెళ్లి వేడుక ఆద్యంతం సందడి చేసింది ఈ లవ్ లీ జోడీనే. కేవలం మెగా కుటుంబం నుంచి 10 జంటలు పైగా ఈ వేడుకకు అటెండ్ కాగా.. అందులో సంథింగ్ స్పెషల్ జంటగా అల్లు అర్జున్ - స్నేహ జంట ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇక ఈ వేడుకలో డిజైనర్ లుక్ లో కనిపించి స్పెల్ బౌండ్ చేసిన జంట కూడా వీరే. బాగా పెరిగిన తలకట్టు.. గుబురుగా పెంచిన గడ్డంతో బన్నీ ఎంత మాసీగా కనిపిస్తున్నాడో బ్యూటిఫుల్ స్మైల్ తో స్నేహ అంత క్లాసీగా కనిపిస్తున్నారు ఈ పిక్చర్ పర్ఫెక్ట్ ఫోటోలో. ఈ వేడుక ఆద్యంతం రకరకాల డిజైనర్ దుస్తుల్లో కనిపించింది ఈ జంట. పుష్ప సెట్స్ నుంచి నేరుగా పెళ్లికి అటెండ్ కావడంతో బన్ని గెటప్ ఛేంజ్ చేయలేకపోయాడు. పుష్ప చిత్రంలో ఎర్రచందనం స్మగ్లర్ గ్యాంగ్ లో డ్రైవర్ గా నటిస్తున్న బన్నీ ఇలా మాస్ లుక్ కి షిఫ్టయిన సంగతి తెలిసిందే. ఆ హెయిర్ స్టైల్ కూడా సంథింగ్ స్పెషల్‌గా పెళ్లిలో హైలైట్ అయ్యింది మరి.

# ఏషియన్ టాప్ సెలబ్రెటీల జాబితాలో మనోడు




ప్రభాస్ అంటే ఇప్పుడు తెలుగు హీరో మాత్రమే కాదు. మొన్నటి వరకు ఆల్ ఇండియా స్టార్ గా పేరు దక్కించుకున్న ప్రభాస్ ఇప్పుడు ఏకంగా ప్రపంచ ప్రసిద్ధి గాంచిన స్టార్స్ జాబితాలో చేరిపోయాడు. బాహుబలి.. సాహో సినిమాలతో పలు దేశాల్లో ప్రభాస్ కు విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగి పోయింది. అందుకే ఏషియన్ సెలబ్రెటీల్లో అత్యధిక ప్రేక్షకాధరణ ఉన్న నటుడిగా ప్రభాస్ టాప్ 10 లో నిలిచాడు. ప్రముఖ యూకే మ్యాగజైన్ నిర్వహించిన సర్వేలో మనోడు ప్రభాస్ ఏకంగా 7వ స్థానంలో నిలిచి ది గ్రేట్ అనిపించుకున్నాడు. 2020లో అత్యధిక ప్రేక్షకాధరణ పొందిన ఏషియన్ సెలబ్రటీల జాబితాను విడుదల చేయగా అందులో నెం.1 గా సోనూసూద్ నిలిచాడు. కరోనా లాక్ డౌన్ సమయంలో రియల్ హీరోగా నిలిచిన సోనూసూద్ కు కళ్లు మూసుకుని ఓట్లు గుద్దేశారు జనాలు. ప్రభాస్ కు సాహో సినిమా కారణంగా మంచి పేరు వచ్చింది. అందుకే 7వ స్థానంలో నిలిచాడు. యూనివర్శిల్ హీరోయిన్ గా పేరు దక్కించుకున్న మన ఇండియన్ హీరోయిన్ ప్రియాంక చోప్రాకు నెం.6 స్థానం దక్కింది. ఆమె తదుపరి స్థానం మన ప్రభాస్ కు దక్కింది. ఇది ప్రభాస్ అభిమానులకు మాత్రమే కాకుండా మొత్తం సౌత్ ఇండియన్ సినీ ప్రేక్షకులకు గర్వకారణం అనడంలో సందేహం లేదు.

# 1500 కోట్ల డ్రీమ్ ప్రాజెక్ట్ ని పక్కన పెట్టినట్లేనా..?



మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ 1500 కోట్ల బడ్జెట్ తో "రామాయణం" ప్రాజెక్ట్ ను ప్రకటించిన విషయం తెలిసిందే. ఇతిహాస రామాయణం ఆధారంగా రూపొందే ఈ చిత్ర నిర్మాణంలో ప్రముఖ నిర్మాతలు మధు మంతెన - నమిత్ మల్హోత్ర కూడా భాగస్వాములు అయ్యారు. 'దంగల్' ఫేమ్ నితీష్ తివారి మరియు 'మామ్' ఫేమ్ రవి ఉద్యవార్ ఈ ప్రాజెక్ట్‌కి దర్శకత్వం వహించనున్నా రని వెల్లడించారు. పలు భారతీయ బాషల్లో మూడు భాగాలుగా తెరకెక్కుతున్న ఈ చిత్ర మొదటి భాగం 2021లో విడుదలవుతుందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. అయితే కారణాలు తెలియదు కానీ ఈ ప్రాజెక్ట్ అనౌన్స్ చేసినప్పటి నుండి మరో అప్డేట్ రాలేదు. డ్రీమ్ ప్రాజెక్ట్ గా చెప్పుకున్న అల్లు అరవింద్ కూడా ఈ దీని గురించి ప్రస్తావించలేదు. ఈ నేపథ్యంలో ఇప్పుడు 'రామాయణం' ప్రాజెక్ట్ ని పక్కన పెట్టేశారని ఫిల్మ్ సర్కిల్స్ లో టాక్ నడుస్తోంది. ఇతిహాస గాథ 'రామాయణం' ని ఆధారంగా చేసుకుని యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ 'ఆదిపురుష్' అనే పాన్ ఇండియా మూవీని అనౌన్స్ చేశాడు. 3-డీ లో రూపొందనున్న ఈ చిత్రానికి ఓం రౌత్ దర్శకత్వం వహించనున్నారు. అలానే బాలీవుడ్ హీరో అక్షయ్ కుమార్ 'రామ్ సేతు' అనే మరో సినిమాని ప్రకటించాడు. దీంతో ఇప్పుడు అల్లు అరవింద్ అనౌన్స్ చేసిన 'రామాయణం' ఆలోచనను విరమించుకున్నారని అంటున్నారు. ప్రస్తుతం మెగా ప్రొడ్యూసర్ పూర్తిగా 'ఆహా' ఓటీటీ మీద ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. నిజానికి అల్లు అరవింద్ నిర్మించే 'రామాయణం' లో ప్రభాస్ - హృతిక్ రోషన్ - దీపికా పదుకొణె వంటి స్టార్స్ నటించనున్నారని అప్పట్లో వార్తలు వచ్చాయి. ఇప్పుడు ప్రభాస్ 'ఆదిపురుష్' సినిమాకి కమిట్ అయ్యాడు. మరి హృతిక్ రోషన్ వంటి స్టార్ హీరో ఈ సినిమాలో నటించడానికి ఆసక్తి చూపిస్తే ఈ మెగా ప్రాజెక్ట్ కార్యరూపం దాలుస్తుందేమో చూడాలి.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com